# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక


SCAN ME

తెలంగాణ | శుక్రవారం, 16 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 222 | పేజీలు 08 | వెల : 6/-


## "భువనగిరి మున్సిపాలిటీ"

# హస్తం హస్తగతం అయ్యేనా?

- మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లు లేక త్రిశంకు స్వర్గంలో పాలన
- బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లలో పొడ చూపుతున్న విభేదాలు
- నలుగురు ఎన్నికలకు దూరం?
- అవకాశం కోసం ఎదురుచూస్తున్న బీజేపీ
- స్వతంత్ర కౌన్సిలర్లు అధికార పార్టీ వైపా? బీఆర్ఎస్ కా?
- బీజేపీతో జతకట్టుతారా?
- అందరి చూపు కాసుల పంపకాలవైపే..





**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**

హైదరాబాద్‌కు కూతపెట్టు దూరంలో ఉన్న భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్‌లను దించేందుకు అధికార ప్రతిపక్ష పార్టీలతో పాటు 31 చెందిన కౌన్సిలర్లల మద్దతుతో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గి 22 రోజులు గడుస్తున్న పరిపాలన చేయాల్సిన చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక జరగకపోవడంతో మునిసిపల్ పాలన త్రిశంకు స్వర్గంలో కొనసాగుతుంది. అధికారులు కింది స్థాయి అధికారులపై పూర్తిస్థాయి అజమాయిషి లేకపోవడంతో ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన కొనసాగుతుంది. 35 వార్డులు కలిగి ఉన్న మున్సిపాలిటికీ గత నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ కౌన్సిల్ స్థానాలను గెలుచుకోవడంతో రాయగిరి పరిధిలోని రెండు వార్డులలో గెలిచిన ఎన్నబోయిన ఆంజనేయులు, చింతల కిష్టయ్య లకు చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కట్టబెట్టడంతో భువనగిరి పట్టణ పరిధిలోని మెజార్టీ కౌన్సిలర్ నాటి నుండి అసమ్మతితో కొనసాగుతున్న విషయం తెలిసిందే. అదును చూసి రాజకీయ పార్టీలకు అతీతంగా నాన్ లోకల్ చైర్మన్, వైస్ చైర్మన్ లపై అసమ్మతి గత 22 రోజుల క్రితం ప్రవేశపెట్టిన అసమ్మతి తీర్మానం నెగ్గడంతో వారు వారి పదవులు కోల్పోయి సాధారణ కౌన్సిలర్‌లుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడం అదేవిధంగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఓటమి పాలవడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు అయోమయానికి గురవుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో భువనగిరి మున్సిపాలిటీకి చైర్మన్, వైస్ చైర్మన్‌ల పదవులకు ఎన్నికలను ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఏ రాజకీయ పార్టీకి సొంత మెజార్టీతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల పదవులను కైవసం చేసుకునే అంత మెజార్టీ లేకపోవడంతో ప్రతి పార్టీ తోటి రాజకీయ పార్టీలకు చెందిన కౌన్సిలర్ల మద్దతుతో చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను హస్త గతం చేసుకోవాల్సి ఉంటుంది. సొంతంగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను హస్తగతం చేసుకోవాలనుకుంటే సిద్ధాంతపరంగా బీజేపీ కౌన్సిలర్‌లు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పంపకాల పై ప్రతిపాదించే ప్రతిపాదనలను ఒప్పుకునే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో భువనగిరి నియోజకవర్గంలో అధికారంలో లేకపోవడంతో వారి పార్టీకి చెందిన కౌన్సిలర్లను ఏకతాటిపై తెచ్చే నాధుడు కరువయ్యాడు. ఈనెలలో జరగబోయే కౌన్సిల్ చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం జరిగే సమావేశాలు బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లలో నలుగురు కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకావాలని తెలుస్తుంది. మిగతా ఆ పార్టీకి చెందిన కౌన్సిలర్లు లోపాయి కరిగా వారికున్న సంబంధాల మేరకు కాంగ్రెస్ ప్రతిపాదించే అభ్యర్థికి మద్దతు పలికే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ విధంగా ఇద్దరు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారి సంఖ్య ఎమ్మెల్యే ఓటుతో 13 చేరుతుంది. మున్సిపల్ చట్టం ప్రకారము చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు ఏర్పాటు చేయబోయే సమావేశానికి 19 మంది కౌన్సిలర్లు మద్దతు

మిగతా 7లో..



# రాజ్యసభకు ముగ్గురు ఏకగ్రీవం?

- కాంగ్రెస్ నుంచి రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ యాదవ్ ,
- బిఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర నామినేషన్ దాఖలు
- బరిలో శ్రమజీవి పార్టీ నుంచి ఇద్దరు, మరో స్వతంత్ర అభ్యర్థి
- అయినా కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యే ఛాన్స్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాజ్యసభ ఎన్నికలకు గురువారం నామినేషన్ల గడువు ముగిసింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మూడు రాజ్యసభ స్థానాలకు గానూ ఆరుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వీరిలో కాంగ్రెస్ అభ్యర్థులుగా రేణుక చౌదరి, అనిల్‌కుమార్‌యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఎఐసిసి ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు గారు తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ తరఫున వద్దిరాజు రవిచంద్ర నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట ఎంఎల్‌ఎలు కెటిఆర్, హరీష్ రావు, గంగుల కమలాకర్, కడియం శ్రీహరి, వేముల ప్రశాంత్‌రెడ్డి, దానం నాగేందర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, డాక్టర్ తెల్లం వెంకట్రావు ఉన్నారు. ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్రకు కౌశిక్‌రెడ్డి, భండా రు లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, అసెంబ్లీ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. కాగా శ్రమజీవి పార్టీ నుంచి జాజుల భాస్కర్, భోజరాజు కోయాల్కర్, స్వతంత్ర అభ్యర్థిగా కిరణ్ రాథోడ్ నామినేషన్ వేశారు. అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను శుక్రవారం నాడు అధికారులు పరిశీలించనున్నారు. శాసనసభలో ఎంఎల్‌ఎల మద్ధతుతో రాజ్యసభకు అభ్యర్థులను ఎం పిక చేస్తారు. పది మంది ఎంఎల్‌ఎల బలం లేనందున జాజుల భాస్కర్, భోజరాజు కోయాల్కర్, కిరణ్ రాథోడ్ నామినేషన్లు తిరస్కరించే అవకాశం ఉంది.

**ఏకగ్రీవంగా గెలుచుకునే అవకాశం :** రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ రెండు, బిఆర్ఎస్ ఒక స్థానానికి పోటీ చేసి ఏకగ్రీవంగా గెలుచుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్‌కు సంఖ్యాపరంగా 64 మంది ఎంఎల్‌ఎలతోపాటు మిత్రపక్షమైన సిపిఐకి ఎంఎల్‌ఎ ఉన్నారు. అలాగే బిఆర్ఎస్ 39 ఎంఎల్‌ఎలు ఉండగా, బిజెపికి మంది, మజ్లిస్ పార్టీకి ఏడుగురు సభ్యుల బలం ఉంది. నిర్ణీత 39.6 శాతం ఓట్ల ప్రకారం కాంగ్రెస్‌కు ఒక స్థానం గెలిచే ఓట్లతో పాటు అదనంగా మరో 25 ఎక్కువ ఓట్లు ఉన్నందున అది రెండు స్థానాలకు పోటీ చేసే వీలుంది. బిఆర్ఎస్‌కు ఒక స్థానం గెలిచిన తర్వాత అదనంగా మరో ఆరు ఓట్లే ఉన్నందున అది రెండో స్థానానికి పోటీ చేసే వీలు ఉండదు.

మిగతా 7లో..

# గురుకులాలన్నీ ఒకే గొడుగు కిందకు



- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పిల్లలు ఒకే చోట చదువుకునేలా ఏర్పాట్లు
- 20ఎకరాల్లో కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టు
- 70 రోజుల్లోనే 25వేల ఉద్యోగ నియామకాలు చేపట్టాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

"రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుకునేందుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది. మరి వాటిల్లో కనీస మౌలిక వసతుల్లేక.. ఆడపిల్లలు అవస్థలు పడుతుంటే కంటికి కనిపించ లేదా. వందలాది ఆడబిడ్డలు టాయిలెట్లు లేక లైన్‌లో ఉండి వెళ్తున్న దుస్థితి కనిపించ లేదా. మన బిడ్డలో.. మన అక్కో.. చెల్లో అలా ఇబ్బంది పడితే చూస్తూ ఊరుకుంటామా.

మిగతా 7లో..

# ఇది ప్రతిపక్షం కాదు.. ఫ్రస్టేషన్ పక్షం

- వీళ్లను దేవుడు కూడా కాపాడలేడు
- బీఆర్ఎస్‌పై విరుచుకుపడ్డ మంత్రి కోమటి రెడ్డి
- సీఎంగా రేవంత్ ఓకే... కానీ తన వాళ్ళతోనే సమస్యన్న కడియం
- మోసం చేయడం బీఆర్ఎస్‌కే అలవాటన్న కోమటిరెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

'వీళ్ళది ప్రతిపక్షం కాదు... ఫ్రస్టేషన్ పక్షం'అంటూ మంత్రి కోమటి రెడ్డి, 'మా వల్ల ఏ ప్రమాదం లేదు... మీ వాళ్ళతోనే జాగ్రత్త'అంటూ సీఎంనుద్దేశించి బీఆర్ఎస్ సభ్యుడు కడి యం శ్రీహరి పరస్పర విమర్శనాస్త్రాలతో శాసనసభ గురువారం వేడెక్కింది. బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పిన అనంతరం అనుబంధ సందేహాలను కడియం శ్రీహరి లేవనెత్తేందుకు స్పీకర్ అనుమతించారు. ఈ దశలో బీఆర్ అంబేద్కర్ దళిత బంధు పేరుతో ఎస్సీ, ఎస్టీలకు ఒక్కొక్కరికీ రూ.12 లక్షలు ఇస్తామన్నారని, బడ్జెట్‌లో ఇందుకు సంబంధించిన కేటాయింపులు లేవని విమర్శించారు. ఈ నేపథ్యంలో మంత్రి కోమటిరెడ్డి జోక్యం చేసుకుని 'ఎన్నికల మేనిఫెస్టోలో హామీలిచ్చి, మోసం చేయడం బీఆర్ఎస్‌కే అలవా టు. వీళ్ళు ప్రతిపక్షం కాదు... ఫ్రస్టేషన్ పక్షం. అధికారం పోయిందనే అసహనంతో ఉన్నారు. హరీశ్ రావు నేనే సీఎం అయితే అంటున్నాడు. వీళ్ళకు ఏదో సమస్య వచ్చింది. వీళ్ళను దేవుడు కూడా కాపాడలేడు."అని వ్యాఖ్యానించారు.

### హెూంగార్డు చనిపోతే పట్టించుకోలే: కోమటిరెడ్డి

"ఇటీవల జరిగిన నల్లగొండ సభకు వీళ్ల ఎమ్మెల్యే కారణంగా ఓ హెూంగార్డు చనిపోయాడు. అతనికి ఇద్దరు చిన్న పిల్లలున్నారు. కనీసం వీళ్ళు ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు. 2001లో కేసీఆర్ పార్టీ పెట్టినప్పుడు రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి దళితుడేనని, తన మాట అమలు కాకపోతే తల తీసుకుంటానన్నాడు దీన్ని అమలు చేశారా? మా పార్టీ నుంచి దళితుడు కాంగ్రెస్ ప్రతిపక్ష నేతయితే ఓర్వలేదు.మా ఎమ్మెల్యేలను కొనేశారు.'అని కోమటిరెడ్డి ఆరోపించారు. ఇందుకు కడియం అంతే ఘాటుగా బదులిచ్చారు. 'అసహనంతో ఉన్నది మీరే. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, తాను పూర్వాశ్రమంలో ఒకే స్కూల్‌లో చదువుకున్నాం. నేను సీనియర్ స్టూడెంట్‌ను. ఆయన జూనియర్. రేవంత్ సీఎంగా ఉండాలని నా మనసులో ఉంది. కానీ రేవంత్ మీ వాళ్ళతో జాగ్రత్తగా ఉండాలి. మా గురించి మీరు వర్రీ కాకండీ ... మీ వాళ్ళను జర జాగ్రత్తగా చూసుకోండి'అని మాట్లాడటంతో సభలో ఇరు పక్షాల మధ్య వాగ్వాదానికి దారి తీసింది.

### 2 లక్షల ఉద్యోగాలెప్పుడిస్తారు : కడియం

బహిరంగ మార్కెట్లో రుణాలు రూ.59,625 కోట్లు వస్తుందని అంచనా వేశారని, పన్నుల రూపంలో అదనంగా రూ. 20 వేల కోట్లు వస్తుందని చెప్పారని, అయినా ఆర్థిక లోటు రూ.53 వేల కోట్లు రావడానికి కారణమేంటో చెప్పాలని కడియం శ్రీహరి నిలదీశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేస్తారని ప్రశ్నించారు. ఇంత వరకూ ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదని విమర్శించారు.

కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీల్లో యువ వికాసం వదిలేసి, ఐదు హామీలకు బడ్జెట్‌లో రూ. 53,193 కోట్లు కేటాయించారని, ఏ హామీకి ఎంత ఖర్చు చేస్తారో చెప్పాలన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్ళ చొప్పున, 4.16 లక్షల ఇళ్ళు అవసరమని, ఇంటికి రూ.5 లక్షలు లెక్కన. ఎస్సీ, ఎస్టీ అయితే మరో రూ. లక్ష ఇస్తామన్నారని, ఇవన్నీ కలిపితే, రూ.23 వేల కోట్లపైన అవుతుందన్నారు. కానీ బడ్జెట్‌లో కేటాయింపు మాత్రం రూ. 7,750 కోట్లు మాత్రమేనని, ఈ పథకాన్ని ఎలా అమలు చేస్తారని ప్రశ్నించారు. ఎస్సీల రిజర్వేషన్ 18 శాతం పెంచుతామని ఇచ్చిన హామీపై స్పష్టత ఇవ్వాలన్నారు.

### ఉద్యోగాల భర్తీ కొనసాగుతుంది: పొన్నం

ఈ దశలో మంత్రి పొన్నం ప్రభాకర్ జోక్యం చేసుకుని గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఉద్యోగ నియామకాలు జరగలేదని ఆరోపించారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను నియమించామని, ఉద్యోగాల భర్తీ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## సంత్ సేవాలాల్ ఆశయాల సాధనకు కృషి చేయాలి



### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

### గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు

టైమ్స్ అఫ్ వార్త నిజామాబాద్ కలెక్టరేట్

గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పిలుపునిచ్చారు. సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల బాధ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్భంగా గిరిజన ఉద్యోగులకు సెలవు సైతం ప్రకటించిందని గుర్తు చేశారు. చెడు వ్యసనాలకు, దురలవాట్లకు దూరంగా ఉంటూ, సమాజ హితానికి పాటుపడాలని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన బోధనలు ఎంతో మందిని ప్రభావితం చేసి సన్మార్గంలో నడిపించాయని అన్నారు. ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమాజ ప్రగతిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ హితవు పలికారు. గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగురావు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

# గ్రామంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

టైమ్స్ ఆఫ్ వార్త. మెండోరా

దూదిగాం గ్రామంలో ప్రభుత్వం వారు పల్లెల్లో నిర్వహించిన స్పెషల్ పారిశుద్ధ కార్యక్రమంలో బుధవారం నుండి చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామంలో నిర్వహించినారు ఈ సందర్భంగా ప్రభుత్వం వారు నిర్వహించిన రోజు కార్యక్రమాలు గ్రామంలో రోడ్లను శుభ్రం చేసి గుంతలు పూడ్చారు రెండవ రోజున పిచ్చి మొక్కలతో పాటు గ్రామంలో మురికి కాలువలు పూడికలు నిల్వ ఉండకుండా మురికి నీరు షాపుగా పారెలా చర్యలు చేపట్టడం మూడవ రోజున ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడి భవనాలు ఆరోగ్య కేంద్రాలు శుభ్రంగా ఉండేల 4వ రోజు రోడ్లపై చెత్తను తొలగించారు 5వ రోజు గుంతలలో నీరు నిలువ ఉండకుండా దోమలు వాల కొండ ఆయిల్ బాల్స్ ఆరవ రోజు గ్రామాల్లోని వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండేలా చర్యలతో పాటు గ్రామ దుకాణాల్లో ప్లాస్టిక్ నిషేధం ఏడవ రోజు అన్ని త్రాగునీటి సరఫరా ప్రాంతాలను వ్యక్తిగతంగా పరిశీలించి శుభ్రం చేయించి పైపులైన్లు కుళాయిలకు వచ్చే అన్ని లీకేజీలను మూసివేంచేలా తగు చర్యలు తీసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో దూదిగాం గ్రామ పంచాయతీ సిబ్బంది సఫాయి కార్మికులను స్పెషల్ అధికారి డిప్యూటీ తాసిల్దార్ రాజశేఖర్ గ్రామ సిబ్బంది సెక్రటరీ భూమారెడ్డి కారోబార్ నీలేష్ గ్రామ అంగన్వాడి సిబ్బంది రోజీ ప్రేమ లక్ష్మి ఆరోగ్య సిబ్బంది సుజాత అనూష ఆశ వర్కర్లు గ్రామాల మహిళా సంఘాల సభ్యులు సఫై కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక పాలన అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామానికి సఫాయి కార్మికులు



చేస్తున్న సేవలు అమోఘమైన సేవలను గ్రామం శుభ్రంగా ఉండడానికి ప్రతి దానికి సఫాయి కార్మికుల ముఖ్యుల ని వారిని చిన్నచూపుగా చూడకుండా మన వారిలో ఒకరిగా చూడాలని గ్రామంలో జరిగిన నివేదికను గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దేవేందర్ లక్ష్మి. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గ్రామ మహిళా సంఘాల, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు సామా జిక సేవ కార్యకర్త జ్ఞాని గైండ్ల గంగారం తదితరులు పాల్గొన్నారు..

## సేవాలాల్ గొప్ప సమాజ సేవకుడు...



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

గిరిజను(లంబాడీ)ల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గొప్ప సమాజ సేవకులని వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కోరారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయ సమావేశం మందిరంలో సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను ప్రభుత్వ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఘనంగా నిర్వహించింది. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ అధికారులు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ అంటే ధర్మానికి ప్రతిరూపమని, గిరిజనులకు దశా దిశా నిర్దేశం చేసిన మహెూన్నత వ్యక్తి అని కారణజన్ముడని కొనియాడారు. 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా రాంజీ నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ జన్మించారని జంతుబలికి తీవ్ర వ్యతిరేకి గా నిలిచారన్నారు. సంచార జీవనం కొనసాగిస్తూ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా సిద్ధాంతానికి పునాదులు వేశారన్నారు. ప్రజల కోసం ధర్మ ప్రచారం ఆర్థిక సంస్కరణలు చేపట్టి మతమార్పిడులను అరికట్టడంతో పాటు జాతిని సన్మార్గంలో నడిపించేందుకు కృతకృత్యుల య్యారన్నారు. కులమతాలకు అతీతంగా కలివిడిగా ఉండేవారని ధైర్య సహాసాలకు ప్రతీకలని తరతరాలుగా జాతి వివక్షతకు గురవుతూ ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధిలో వెనుకబడి ఉన్న లంబాడాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని భావించారన్నారు. సేవాలాల్ అందరివాడని ధర్మానికి కట్టుబడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో, రెవెన్యూ అదనపు కలెక్టర్ డేవిడ్ గిరిజన ఉపసంచాలకులు ఎర్రయ్య జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకల్లో పాల్గొన్న కామారెడ్డి మాజీ కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి



మాజీ కామారెడ్డి కలెక్టర్, ప్రస్తుత తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరి అథారిటీ ఛైర్మన్ సత్యనారాయణ ఐఏఎస్ గురువారం గాంధారి మండలంలోని శివమ్ ఫంక్షన్ హాల్ గుడిమెట్ లో ఎల్లారెడ్డి డిప్యూటీ తహశీల్దార్ బాలయ్య కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఈవీఎంల ఎఫ్.ఎల్.సి ప్రక్రియలో లోడ్ టెస్ట్

### లోడ్ టెస్ట్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) ప్రక్రియలో భాగంగా గురువారం లోడ్ టెస్ట్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఈవీఎం గోడౌన్ ను సందర్శించి లోడ్ టెస్ట్ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికలలో గరిష్ట సంఖ్యలో అత్యధిక మంది అభ్యర్థులు పోటీలో ఉన్న పక్షంలో, అభ్యర్థుల సంఖ్యను అనుసరిస్తూ బ్యాలెట్ యూనిట్లను వినియోగించాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఎఫ్.ఎల్.సీ సందర్భంగా గురువారం ఒక్కో కంట్రోల్ యూనిట్ కు నాలుగేసి చొప్పున బ్యాలెట్ యూనిట్లను అనిసంధానిస్తూ వాటి పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి సమక్షంలో ఈ.సీ.ఐ.ఎల్ ఇంజినీర్లు ఈ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించారు. కలెక్టర్ వెంట జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## నూతన ఏసీపీగా శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరణ

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్




బోధన్ డివిజన్ ఏసీపీగా శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. బోధన్ డివిజన్ ఏసీపీ గా ఏడాదిన్నరకు పైగా విధులు నిర్వహించిన కిరణ్ కుమార్ హైదరాబాద్ కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో హైదరాబాద్ ఐటి సెల్ లో విధులు నిర్వహిస్తున్న ఏసీపీ శ్రీనివాస్ గురు వారం బోధన్ డివిజన్ ఏసీపీగా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ మాట్లా డుతూ.. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు శాంతియుత వాతావరణం కోసం పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. అనంతరం బోధన్ డివిజన్ స్థాయి సీఐ లు, ఎస్సైలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు.

## "సమ్మక్క సారలమ్మ" కు కారెత్తు బంగారం సమర్పించిన విశ్వబ్రాహ్మణ యువకుడు



టైమ్స్ ఆఫ్ వార్త సిద్దిపేట జిల్లా ప్రతినిధి.

సమ్మక్క సారలమ్మ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు పోటెత్తుతున్నారు. కోరిన కోరిక తీరితే.. నిలువెత్తు బంగారం సమర్పిస్తామంటూ మొక్కుకున్న భక్తులు తులాభారాలతో అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటున్నారు. బంగారం అంటే. గోల్డ్ కాదండోయ్. బెల్లం. ఈ సంప్రదాయం ఎప్పటి నుంచో అమలవుతోంది. సాధారణంగా అయితే.. భక్తులు తమ పిల్లలకు తులాభారం నిర్వహించి నిలువెత్తు బంగారాన్ని అమ్మవార్లకు సమర్పిస్తుంటారు. ఈ క్రమంలోనే. ఓ విశ్వ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన రేవోజు రమణాచారి, సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం వీరాపూర్ గ్రామానికి చెందిన యువ భక్తుడు తీర్చుకున్న మొక్కు.. అందరినీ ఆశ్చర్యపరిచింది. అతను కూడా నిలువెత్తు బంగారంతో మొక్కు తీర్చుకున్నాడు. అయితే.. అది తమ పిల్లలకో, భార్యకో కాదండోయ్..తన ప్రాణానికి ప్రాణంగా చూసుకుంటున్న కారుకు. ఏంటీ!? కారుకా అని నోరెళ్లబెట్టకండి. తానా కారుకు బెల్లంతో తులాభారం వేసి, 1340 కేజీలు బరువు రూ"52,000, రూపాయల ఖర్చుతో ఎత్తు బంగారం సమర్పించి.. మొక్కు చెల్లించుకున్నాడు. ఈ ఆసక్తికర సన్నివేశం వీరాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది.

## దివ్యంగురాలుకు కృత్రిమ కాలు ఎర్పాటు చేయించిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి




ఎల్లారెడ్డి నియోజక వర్గ ఎమ్మెల్యే మరోసారి మానవత్వం చాటుకున్నారు. నాగిరెడ్డి పేట్ మండలం గోపాల్ పేట్ గ్రామానికి చెందిన మీనా అనే దివ్యంగురాలు పేద కుటుంబానికి చెందడం కారణంగా కృత్రిమ కాలు ఎర్పాటు చేయాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ ను కోరారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ వెంటనే స్పందించి ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి మీనా కు కృత్రిమ కాలు ఎర్పాటు చేయించారు. గతంలో ఎంతోమంది ఎమ్మెల్యేలు పనిచేసిన మా వికలాంగుల్ని ఎవ్వరూ పట్టించుకోలేరు. ఎమ్మెల్యే మదన్మోహన్ ఇప్పటివరకు నలుగురికి కృత్రిమ కాలు పెట్టించి, కాలు లేని వికలాంగులకు అండగా నిలుస్తున్నందుకు ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు పెద్దమనుసున్న ఎమ్మెల్యేను మేము ఇంతవరకు చూడలేదని అన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులతో పాటు అందులకు కంటి ఆపరేషన్లు, వికలాంగులకు కృత్రిమ కాళ్లు, ఆపదలో ఉన్నవారికి అంబులెన్స్ తన సొంత డబ్బులతో సౌకర్యం కల్పిస్తున్నందుకు మదన్ మోహన్ ఎమ్మెల్యేగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గెలిచి, ఎల్లారెడ్డి ప్రజలు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నామని కొనియాడారు. మీనా సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన కాంగ్రెస్ నాయకులు నరసింహ రెడ్డి, సాయిద్ ఇమామ్, గులాం హుస్సేన్ ఈ దివ్యగురాలి యొక్క సమస్య ఎమ్మెల్యే కు తెలియజేసారు. వెల్లుట్ల పేట రాజగౌడ్, ముదెల్లి మోహన్ యాదవ్, గండివెట్ ప్రవీణ్ గౌడ్ ఎమ్మెల్యే యొక్క ఆదేశానుసారం ఆసుపత్రిలో దగ్గరుండి కాలు పెట్టించారు.

# గిరిజనుల ఆరాధ్య దైవం

### శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకలు

### చదువుకున్నప్పుడే సమాజంలో గౌరవం ఉంటుంది.చదువుల బాట పట్టండి.సంత్ సేవాలాల్ మార్గంలో నడవండి... జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ బస్తీలో నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల రాజ్యం రావాలని మీరు నినదించారు. మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, గెలుపోటములతో సంబంధం లేకుండా 70 రోజుల్లో ఏ ఒక్క రోజు కూడా మేం సెలవు తీసుకోలేదని, మీ కోసం, మీ అభ్యున్నతి కోసం కష్టపడే ప్రభుత్వం వచ్చింది, మీ అభివృద్ధి కోసం మా ప్రభుత్వం కృషి చేస్తుందని, కరెంటు, తాగునీరు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావలని, సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలిడేగా ప్రభుత్వం నిర్ణయించిందని, సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరిపేందుకు కోటి కాదు..మరో కోటి జత చేసి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2కోట్లు విడుదల చేసిందని. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయండి. ఈ కార్యక్రమంలో కూన సత్యం గౌడ్, నల్ల సంజీవ రెడ్డి, వీరేందర్ గౌడ్, మనెపల్లి సాంబశివరావు, కృష్ణ గౌడ్, తిరుపతి, అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస్, మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్, శశి, దినేష్ తదితరులు పాల్గొన్నారు..

# రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నీకి బాల్కొండ జడ్పీహెచ్ఎస్ విద్యార్థి భవ్య



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ ఛాంపియన్షిప్ పోటీలకు నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి భవ్య ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ జైడీ రాజ్ కుమార్ (రాజేశ్వర్) తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన భవ్య ఈనెల 16 నుంచి 19 వరకు సూర్యాపేట జిల్లాలోజరిగే 33వ ఇంటర్ డిస్టిక్ అండర్ 16 బాలబాలికల కబడ్డీ పోటీలకు భవ్య నిజామాబాద్ జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనుంది. రాష్ట్రస్థాయికి ఎంపికైన భవ్యను ఎంఈఓ బట్టు రాజేశ్వర్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ కుమార్, బాల్కొండ మండల పి ఆర్ టి యు అధ్యక్షుడు వేల్పూర్ శ్రీనివాస్, బాల్కొండ జిల్లా పరిషత్ హై స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన భవ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బట్టు రాజేశ్వరి మాట్లాడుతూ క్రీడలో మానసిక వికాసాన్ని కలిగిస్తాయని, సమైక్యతను పెంపొందిస్తాయని, గెలుపు ఓటములను సమానంగా స్వీకరించే మనోత్సర్యాన్ని కలిగిస్తాయని, క్రీడల వలన మంచి ఆరోగ్యవంతులైన వ్యక్తులుగా ఉంటారని అన్నారు. రాష్ట్రస్థాయిలో నిజామాబాద్ జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలబెట్టే విధంగా కృషి చేయడంతో పాటు జాతీయా స్థాయి లోను సత్తా చాటాలని ఆకాంక్షించారు.

## బంజారాల ఆరాధ్య దైవం



### శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి వేడుకలు....

### నివాళులు అర్పించిన వెంకటేష్ గౌడ్....

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హిందు ధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు, బంజా రాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 284 వ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ బంజారా యువ నాయకులతో పీ జేఆర్నగర్లో సేవాలాల్ చిత్రపటానికి పూలమాల నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో డివిజిన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, బాబునాయక్,యాదగిరి,పద్మయ్య, రాజ శేఖర్, హరీష్,హనుమంతు,మోహన్ నాయక్,రవి నాయక్,కృష్ణ నాయక్,వెంకటేష్ పాలొన్నారు...

# ఇసుక అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్ల పట్టివేత




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను గురువారం పట్టుకున్నట్లు బోధన్ రూరల్ ఎస్సై నాగనాథ్ తెలిపారు. మంజీరా పరివాహక ప్రాంతం మండలంలోని హంగర్గ, కోప్పర్గ గ్రామల నుండి బోధన్ వైపుగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీస్ సిబ్బంది దాడిచేసి పట్టుకున్నట్లు ఎస్సై నాగ్ నాథ్ తెలిపారు. వాహనాలను రూరల్ స్టేషన్కు తరలించినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఎవరైనా ఇసుక, మొరం తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై నాగనాథ్ హెచ్చరించారు.

# పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన హెల్ప్ టు అదర్స్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

అమెరికాకు చెందిన హెల్ప్ టు అదర్స్ స్వచ్చంద సంస్థ ఆద్వర్యంలో గురువారం నిజామాబాదు ఎల్లమ్మగుట్టలో పేద మహిళలకు మూడు కుట్టుమిషిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్ప్ టు అదర్స్ ఇండియా ప్రతినిధి జిల్కర్ విజయానంద్ మాట్లాడుతూ తమ సంస్థ పేదలకు సాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు. హెల్ప్ టు అదర్స్ సంస్థ అధ్యక్షురాలు శ్రీలత కొరడా చొరవతో హెచ్ టు ఓ ప్రతినిధి సతీష్ బండారి ఆర్థిక సాయం అందజేయగా గురు వారం మూడు మిషిన్లు అందజేశామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 12 మందికి కుట్టు మిషిన్లు పంపిణీ చేశామన్నారు. తమ సంస్థ అద్యక్షురాలు శ్రీలత కొరడ సహకరంతో ఆర్మూరులోని తపస్వి అనాదా శ్రమానికి నిత్యావసరాలు అందజేశామని, నవిపేట్ కు చెందిన విద్యార్థికి ఎం బి బి ఎస్ చదివేందుకు ఆర్థిక సాయం అందజేశామన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ టు అదర్స్ ఇండియా ప్రతినిధులు జిల్కర్ లావణ్య, చింతల గంగాదాస్, డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్, బంటు ప్రశాంత్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# 3లక్షల ఎల్ ఓ సి చెక్కు అందజేత...

### పేద ప్రజల ఆపన్న హస్తం "సీఎం రిలీఫ్ ఫండ్":బండి రమేష్...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ పార్టీ ఆఫీసులో మూసాపేట్ డివిజన్,భరత్ నగర్ కాలనీకి చెందిన ఎస్ .కవిత గత కొంతకాలంగా బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మూసాపేట్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్ , కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ దృష్టికి తీసుకురావడంతో,ఆయన వెంటనే స్పందించి వారి సహాయార్థం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిమ్స్ హాస్పిటల్లో చికిత్య కోసం 3లక్షల ఎల్ ఓ సి అందజేయడం జరిగింది. నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే తనకు ముఖ్యమని,ఎవ్వరికీ ఎలాంటి సహాయం కావాలన్న సకాలంలో చెయ్యడానికి తను సిద్ధం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోపిశెట్టి దినేష్ కుమార్,ఫతేనగర్ డివిజన్ అధ్యక్షుడు కుక్కల రమేష్, చున్ను పాషా,మహమ్మద్ మోసిన్, షేక్ సలాఉద్దీన్, తూము సంతోష్ కుమార్, నల్లోల రాజేందర్,అస్లాం తదితరులు పాల్గొన్నారు...

# బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణ



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణ మున్సిపల్ నూతన కమీషనర్ గా జి.వెంకట నారాయణ గురువారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పదవి భాద్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు కమీషనర్ గా విధులు నిర్వహించిన ఖమర్ అహ్మద్ బదిలీపై వెళ్లడంతో అయన స్థానంలో వెంకటరమణ రావడం జరిగింది. ఈ సందర్బంగా మున్సిపల్ కమీషనర్ గా నూతనంగా పదవి భాద్యతలు స్వీకరించిన అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో చైర్ పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

# షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జన్మదిన సందర్బంగా రాజంపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మండల అద్యక్షులు యాదవరెడ్డి ఆధ్వర్యంలో పండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సేల్ మండల అధ్యక్షులు జుకంటి సుధాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఇమ్రాన్ అలి, గ్రామ ఉపాధ్యక్షులు బెస్త చెంద్రం, యువజన అద్యక్షులు మీరు షాదుల్, బిసి ఉపాధ్యక్షులు సిద్దరాములు, రాజిరెడ్డి, మ్యాకల నరసింలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# వద్దిరాజు రవిచంద్రని అభినందిస్తున్న రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నేతలు



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

వద్దిరాజు రవిచంద్ర ని రాజ్యసభ బీఆర్ఎస్ అభ్యర్థిగా కెసిఆర్ ప్రకటించిన నేపథ్యంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర గురువారం తెలంగాణ రాష్ట్ర అసంబ్లీలో నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కాలనీ బంజారా హిల్స్ లోనీ వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేసిన మున్నూరు కాపు సంఘం, తెలంగాణ రాష్ట్రం, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్, అధ్యక్షులు గాంధీ, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బాపట్ల మురళి, సహాయ కార్యదర్శి వాసాల వెంకటేశ్వర్లు, గ్రేటర్ హైదరాబాద్ యూత్ విభాగం అధ్యక్షులు దేశెట్టి శివ, పెద్దలు పొన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు....

# తెలంగాణ లెక్చరర్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా తెలంగాణ లెక్చరర్ ఫోరం ఆధ్వర్యంలో ముద్రించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి ఎల్. రఘురాజు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థలో తెలంగాణ లెక్చరర్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వర్తిస్తున్న బాధ్యతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ గౌడ్, నిజామాబాద్ టౌన్ ప్రెసిడెంట్ గజానంద్, ప్రతినిధులు స్వామి, శ్రీనివాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తునూరులో గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని ఉత్తూనూరు గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. గ్రామానికి ఎన్నో సేవలు అందించారు. వారి సేవలు గుర్తు చేసుకుంటూ సన్మానించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సంతోష్. గ్రామ కార్యదర్శి దేవి సింగ్, ఎంపీటీసీ రామచంద్రరావు, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ మోతే సాయవ్వ, శివ పాటిల్, వి డి సి అధ్యక్షులు దొడ్లే రవి, పాలకవర్గం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల మద్దతు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్ల పట్ల ముఖ్యంగా సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల పట్ల తీవ్రమైన వివక్ష చూపుతున్నాయన్నారు. ఎస్.ఎస్.ఏ లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటికీ కనీస వేతనాలు లేవన్నారు.సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం కూడా అమలు కావట్లేదన్నారు.కనీస వేతనాలు అమలు చేయాలని,సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగు లందరినీ పర్మినెంట్ చేయాలని,ఖాళీ పోస్టులను భర్తీచేసి పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో సర్వ శిక్ష అభియాన్ కు అధిక నిధులు కేటా యించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు రవికిరణ్,జాన్, సత్య పాల్,డప్పు దిలీప్,రాజేశ్వర్,ప్రభాకర్,నితిన్,గంగాధర్,రఘువీర్,మతిన్,ముజీబ్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
16-02-2024


## పలు ఉద్యోగాలలో ప్రతిభ కనబరిచిన మమత



టైమ్స్ ఆఫ్ వార్త మోతె

కోదాడ మోతె గురువారం పలు ఉద్యోగాల లలో తన ప్రతిభను కనపరిచడం బొడ పట్ల మమతకు అభినందనలు వెల్లు వెత్తు తున్నాయి గురుకుల ఫలితాలతో పాటు పలు ఉద్యోగాల ఎంపిక లో ప్రతిభ కనబర్చిన బొడపట్ల మమత సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామానికి చెందడంతో మంగళవారం గురుకుల బోర్డ్ విడుదల చేసిన ఫలితాల్లోను బోడపట్ల మమత ప్రతిభ కు కుటుంబ సభ్యుల తో పాటు గ్రామం లో ప్రతి ఒక్కరు మమత ప్రతిభ ను చూసి ఆనందం తో ప్రసంశలు తెలియజేస్తున్నారు ఒకేసారి మూడు ఉద్యో గాలు లైబ్రరీ సైన్స్ విభాగంలో డి ఎల్ జే ఎల్ మరియు స్కూల్ లైబ్రేరియన్ గా ఉత్తీర్ణత సాధించింది అత్యున్నత ప్రతిభ కనబర్చి ఉద్యోగాలు సాధించిన సందర్భంగా కుటుంబ సభ్యులు బందు మిత్రులు గ్రామస్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఒకవైపు తన కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తు ఇద్దరి బాబులను చూసుకుంటూనే డీఎల్ లాంటి గొప్ప ఉద్యోగం సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందని మమత తన భర్త నవీన్ సహకారం తో పలు ఉద్యోగాల కు ఎంపిక కావడం సంతోషంగా ఉందని మీడియాకు తెలిపింది

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలంలోని వజ్జాపల్లి తండాలో సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మహా బొగ్ బండార్ నిర్వహించారు. తండావాసులు సేవాలాల్ చిత్రపటానికి పూలదండలు వేసి గ్రామంలో ఊరేగించారు. గిరిజన నృత్యాలతో జై సేవాలాల్ నినాదాలతో గ్రామం మారిపోయింది. ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోర్ సేన కామారెడ్డి జిల్లా అధ్యక్షులు దేవి సింగ్ రాథోడ్, లచ్చిరాం నాయక్, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, తండావాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గౌడ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

### జై గౌడ ఉద్యమం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగొల్ల మురళీగౌడ్



టైమ్స్ అఫ్ వార్త - సదాశివనగర్

గౌడ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని జై గౌడ ఉద్యమం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రంగొల్ల మురళీగౌడ్ అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి గౌడ బిడ్డను అండగా ఉంటానని అన్నారు.కామరెడ్డి జిల్లాలో బాన్స్ వాడ,పిట్లం,పెద్దకోడప్ గల్,బిచ్కుంద,మద్నూర్, బీర్కూర్ మండలాలలో జై గౌడ ఉద్యమం క్యాలెండర్ ను ఆవిష్కరించి మాట్లాడారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి గౌడ బిడ్డ కృషి చేయాలని అన్నారు. గోల్కొండ కోటను ఏలిన మహావీరుడని ఆయన గొప్పతనాన్ని గుర్తు చేశారు.ఈ కార్య క్రమంలో జై గౌడ ఉద్యమం నాయకులు అంకన్న గారి శ్రీనివాస్ గౌడ్,ఇందూరి సిద్ధ గౌడ్, తుఫ్రాన్ ప్రకాష్ గౌడ్,లక్ష్మన్ గౌడ్,సుదర్శన్ గౌడ్,నర్సాగౌడ్,పండరీ గౌడ్,విట్ఠల్ గౌడ్, గుండూరు సంజీవ్ గౌడ్,గుండూరు నారాగౌడ్,శ్రీనివాస్ గౌడ్,నగేష్ గౌడ్,ప్రవీణ్ గౌడ్ పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన జిల్లా అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త రాజంపేట

రాజంపేట మండల కేంద్రంలోని పలు గ్రామ పంచాయతీ పరిధిలో గల నర్సరీలను పిడి పద్మజ రాణి, ఏ పి డి వామన్ రావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. రాజంపేట మండల కేంద్రంతో పాటు పోందుర్తి, శివాయిపల్లి పల్లి గ్రామాల నర్సరీలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు నర్సరీలో 100% మొక్కలు బ్రతికే విధంగా చూసుకోవాలన్నారు.దీంతో పాటు ఔషధ మొక్కలను, పూల మొక్కలను పెంచాలని సూచించారు.

## మహమ్మద్ అలీ షబ్బీర్ బర్తడే బంపర్ ఆఫర్

# గులాబి పార్టీకి మరో బిగ్ షాక్

### భారీగా కాంగ్రెస్ లోకి చేరిన టిఆర్ఎస్ కార్పొరేటర్లు, నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లాలో గులాబీ పార్టీకి మరో పెద్ద షాక్ తగిలింది. రోజురోజుకు ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతూ హస్తం తీర్థం పుచ్చుకుంటున్నారు. దీంతో కార్ పార్టీ పూర్తిగా ఖాళీ అయ్యే పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రభుత్వ ప్రధాన సలహాదారుడు మహమ్మద్ అలీ బర్త్ డే సందర్భంగా టిఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖులు అధిక సంఖ్యలో హస్తం గూటికి చేరుకున్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్ లోని షబ్బీర్ అలీ నివాస గృహంలో జరిగిన పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ 21 డివిజన్ కార్పొరేటర్ పంచ రెడ్డి నర్సు బాయ్ సూరి, 47వ డివిజన్ కార్పొరేటర్ మృదుల అరుణ్, మాజీ కార్పొరేటర్లు, విజిలెన్స్ డైరెక్టర్లు, నుడా డైరెక్టర్, ఆలయ కమిటీ డైరెక్టర్, కొండపాక రాజేష్, బొబ్బిలి మురళి, పోతుల పురుషోత్తం, పుప్పల రవి, నైని సృజన్, మాకు రవి మార ప్రభు, బి.ఎల్.రాజు, పసుల సురేష్ వీరంతా బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీ కండువాతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కేశ వేణు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, సీనియర్ నాయకులు నరాల రత్నాకర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామర్తి గోపి, యువజన కాంగ్రెస్ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరాల నిహార్, రాంభూపాల్, విజయ్ పాల్, గంగాధర్, ధర్పల్లి అశోక్, రామర్తి అశోక్, మహమ్మద్ అఫ్జల్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు సంఘటితంగా ఉంటేనే హక్కులు సాధించుకో గలుగుతాం

### ఆత్మీయ సమ్మేళనం లో ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




అంగన్వాడి ఉద్యోగులంతా సంఘటితంగా, ధైర్యంగా ఉన్నప్పుడే తమ హక్కులను సాధించుకోగలుగుతామని టీఎన్జీవోస్ అధ్యక్షుడు, ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ అలుక కిషన్ పిలుపునిచ్చారు. అంగన్వాడి ఉద్యోగుల జిల్లా సంఘం ఆధ్వర్యంలో టీఎన్జీవో జిల్లా కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటుచేసిన అంగన్వాడి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎంప్లాయ్స్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, టిఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతి కుంట శేఖర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి అంగన్వాడీ ఉద్యోగులందరూ సంఘటితంగా, ధైర్యంగా ఉన్నప్పుడే తమ హక్కుల సాధన సాధ్యపడుతుందని, ఏ ఒక్క అంగన్వాడీ ఉద్యోగ సోదరీమణునికి అన్యాయం చేయుటకు పూనుకున్న వారిని ఎంతటి వారైనా ఉపేక్షించమని, టీఎన్జీవో సంఘం వారికి అండగా ఉందనన్నారు. ఇందులో భాగంగా ఈ కింది డిమాండ్లపై ఏక వాక్య తీర్మానం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అంగన్వాడీ ఉద్యోగుల జీతభత్యాలు ప్రతి నెల ఒకటో తేదీని చెల్లించాలని, అంగన్వాడీ ఉద్యోగులు వారి విధులతోపాటు నిర్వహిస్తున్న బిఎల్ఓ అదనపు విధులకు గాను అదనపు బత్యం చెల్లించాలని, అంగన్వాడి ఉద్యోగుల ఖాళీలను రోస్టర్ పద్ధతిన కాకుండా మెరుగైన సేవలందించే ఉద్యోగులకు మాత్రమే విధుల్లోకి తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాల హౌస్ రెంట్ బిల్లులు ఇతరత్రా చెల్లింపులన్నీ సకాలంలో చెల్లించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని, వేసవికాలంలో ప్రభుత్వ పాఠశాలకు సరిసమానంగా అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు మంజూరు చేయాలని, ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఏర్పాటు చేయాలని, గత రెండు నెలల నుంచి ఇవ్వవలసిన జీతభత్యాలు ఈనెల 20వ తేదీలోపు చెల్లింపులు జరిగే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రం సంఘ బాధ్యులు పోల శ్రీనివాస్, ఎమ్. సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జాఫర్ హుస్సేన్, సంజీవయ్య, జాకీర్ హుస్సేన్, ఉమ కిరణ్, సత్యం, అంగన్వాడి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తార, అనురాధ, అంగన్వాడి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్ లకు రక్షణ కల్పించాలి

### దాడి చేసే వారి పై చర్యలు తీసుకోవాలని

### సిపిఎం, సిఐటియు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లాలో ఉన్న ట్రాన్స్ జెండర్ ల పైన దాడులు దౌర్జన్యాలు పెరుగుతున్నాయని వాటిని అరికట్టే రక్షణ కల్పించాలని కోరుతూ సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ట్రాన్స్ జెండర్లు ఉపాధి అవకాశాలు లేక బిక్షాటన చేస్తూ శుభకార్యాలలో పాల్గొని వారు అభిమానంతో ఇచ్చే వాటిని తీసుకొని జీవిస్తున్నారన్నారు. వారిపైన ఇటీవల పిల్లలను హరిస్తున్నారు అనే నెపంతో ట్రాన్స్ జెండర్ లను అనుమానిస్తూ దౌర్జన్యాలు చేస్తూ తీవ్రమైన మానసిక క్షోభకు గురి చేస్తున్నారని, రోజురోజుకు బిక్కుబిక్కుమంటూ జీవించే పరిస్థితి ట్రాన్స్ జెండర్ లకు ఏర్పడిందని వారు ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటివరకు జిల్లాలో ఆదరించిన ప్రజలు జరుగుతున్న దుష్ప్రచారాలను అపోహలను నమ్మి ఇటీవల జిల్లా కేంద్రంలోని గౌతమ్ నగర్ లో ఒకరిని విపరీతంగా కొట్టి ప్రాణాలు తీయడం జరిగిందని గుర్తు చేశారు. అదేవిధంగా దేగాంలో ఒకరిని బంధించి నిర్బంధించారని ఈ విధంగా దాడులు రోజురోజుకు పెరిగిపోతున్న తీరును అరికట్టి ట్రాంజెండర్లకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అంతకుముందు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి తమ సమస్యలను నినదించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జెండర్ ల నాయకులు గంగ, జరీనా, అలక, రక్ష, హారతి, ప్రియా తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలకు విద్యార్థులకు ఎన్జిఓ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగులను పంపిణీ చేశారు.ఈమేరకు మండలంలోని 17 గ్రామాల్లో గల 21 ప్రాథమిక స్కూల్లలో చదువుతున్న విద్యార్థులకు సుమారు 1150 బ్యాగులను ఆయా గ్రామాల్లోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పంపిణీ చేశారు.అసెంబ్లీ ఎన్నికల ముందే పంపిణీ చేయాలని యోచించిన ఎన్జీవో కు ఎన్నికల కోడ్ అడ్డు రావడంతో పంపిణీని నిలిపివేశారు.అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో ప్రస్తుతం బ్యాగుల పంపిణీ కొనసాగించారు.

## వ్యాయామ ఉపాధ్యాయులుగా నియామక పత్రాలు అందుకున్న శ్రీనివాస్, స్రవంతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులుగా జిల్లా లోని శ్రీనివాస్, స్రవంతి ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్నారు. ఆర్మూర్ ప్రాంతంలోని ఫతేపూర్ కు చెందిన జాతీయ స్థాయి ఖో ఖో క్రీడాకారులు శ్రీనివాస్, స్రవంతి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో హైదరాబాదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా గురుకుల ఫిజికల్ డైరెక్టర్లుగా నియామక పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు వీరిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
16-02-2024
5

# వడ్డేపల్లిలో ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.వడ్డేపల్లి గ్రామంలో సేవాలాల్ మహారాజ్ యొక్క చిత్రపటంతో గ్రామంలోని ప్రధాన విధుల గుండా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. సేవాలాల్ జగదాంబ ఆలయంలో యజ్ఞం నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సరిదాస్ మాట్లాడుతూ.గిరిజన గిరిపుత్రులైనా తాము గురువారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ యెక్క జయంతి వేడుకలను గ్రామస్థులతో కలసి ఘనంగా నిర్వ హించడం జరిగిందన్నారు.తమ ఆరాధ్యదైవం, శ్రీ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వ హిస్తామని వారు తెలిపారు. అలాగే ప్రతి సంవత్సరము మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని నిర్వహించి పిల్లాపాపలు,పాడి పంటలను చల్లగా చూడాలని వేడుకోవడం జరిగిందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై విక్రమ్,మాజీ సర్పంచ్ కూరెళ్ల శ్రీధర్, సభావత్ రాంచందర్, సభావత్ రాములు, మెగావత్ సరిదాస్, జగన్, బానోవాత్ బీమ్లానాయక్, బబ్లూ నాయక్, జమ్లానాయక్, మెగావత్ బాబు, మేగవత్ సంతోష్, చిరంజీవి, ప్రతాప్ రెడ్డి, సభవత్ నరేందర్,బానోవత్ జగన్,కోల కిషన్,దారవత్ తారాచంద్,రవేష్,గంగాధర్,తులసిరావ్,రాంసింగ్, రవినాయక్,పిర్యానాయక్, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, సభావత్ లక్ష్మణ్,మెగావత్ రెడ్యానాయక్,కోల సోమ్లా నాయక్, కోలబాబు, బుడ్డ పోశెట్టి,నీరడి రవికుమార్,ఒడ్డెన్న, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యూనివర్సిటీలో షబ్బీర్ అలీ పుట్టినరోజు వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

డిచ్పల్లి లోని తెలంగాణ యూనివర్సిటీ లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు మహమ్మద్ అలి షబ్బీర్ 74వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పడడానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అలీ షబ్బీర్ కృషి ఎనలేనిదని, గతంలో రెండు సార్లు మంత్రిగా, ప్రస్తుతం ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారులుగా ఉండడం చాలా గర్వకారణం అన్నారు. అదేవిధంగా తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పాటులో కూడా మహమ్మద్ అలీ షబ్బీర్ మంత్రిగా ఉన్న సమయంలోనే యూనివర్సిటీ స్థాపించడం అనేది చాలా సంతోషకరమైన విషయం అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ముందు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఉపాధ్యక్షులు అభినయ్, మహేష్, ప్రధాన కార్యదర్శులు సాగర్ నాయక్, అల్లూర్ రాజేందర్, శివ కుమార్, విద్యార్థులు, పార్ట్ టైం లెక్చరర్లు, బికోజీ, సుధీర్, నవీన్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మానిక్ బండార్ గ్రామ తాండాలో జరిగిన సేవాలాల్ జయంతి వేడుకల్లో, ఆర్మూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే పైడి రాజేష్ రెడ్డి పాల్గొన్నారు.సేవాలాల్ ఆలయములో ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం అయనమాట్లాడుతూ, బంజారాలు నిత్యం ప్రకృతితో మానేకమై యుంటారని, తాండవాసులు మంచికి ప్రతి రూపామని అన్నారు. సేవాలాల జయంతిని ప్రభుత్వం అధికారిగా నిర్వహించాలని, ప్రభుత్వాన్ని కోరారు.తాండాలా అభివృద్ధికి ముందుంటానని అన్నారు.తాండావాసులు పార్టీలకుతితంగా యుండాలని, అందరూ సేవాలాల్ కృపతో సన్మార్గములో నడవాలని కోరారు.కార్యక్రమములో ఈయనతోపాటు మాక్లూర్ ఎంపీడీఓ శ్రీమతి క్రాంతి, కార్పొరేటర్ 2 రాయిసింగ్, విడిసి అధ్యక్షులు వినోద్, తాండా ముఖ్యనాయక్ హరిసింగ్ నాయక్,గన్ సింగ్, రవి, తాండవాసులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ టోర్నీకి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ జట్లు ఖరారు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల సీనియర్ మహిళా పురుషుల జట్లు ఖరారు అయినట్లు అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగ మోహన్ చక్రు, పింజా సురేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఆదేశాల మేరకు ఆర్మూర్ లోని విశాఖ నగర్ పెర్కిట్ లో గల నవ్యభారతి గ్లోబల్ స్కూల్లో ఈ ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికకు నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిని జట్లుగా విభజించి పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను నిజామాబాద్ జిల్లా సీనియర్ మహిళా పురుషుల హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్లు ఈనెల 17 నుంచి 19 తేదీలలో కరీంనగర్ లో జరగే 52వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ హ్యాండ్ బాల్ టోర్నమెంట్ కు పంపుతామన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు విశాఖ గంగారెడ్డి, నవ్య భారతి గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ జవహర్ ముఖ్య అతిథులుగా హాజరై రాష్ట్ర స్థాయికి ఎంపికైన జిల్లా మహిళా పురుషుల జట్లను అభినందించారు. రాష్ట్రస్థాయిలోనూ విజేతలుగా తిరిగి రావాలని, అదేవిధంగా జాతీయస్థాయిలోనూ జిల్లా కీర్తిని చాటాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా హ్యాండ్ బాల్ సంఘం ప్రధాన కార్యదర్శి పింజ సురేందర్, కోశాధికారి గట్టడి రాజేష్, హాకీ సంఘం ప్రధాన కార్యదర్శి సదమస్తుల రమణ, వ్యాయామ ఉపాధ్యాయులు మాధురి, కొండ్రా అంజు, సంజీవ్, అనూష తదితరులు పాల్గొన్నారు.

## కుర్నాపల్లిలో ఉరి వేసుకొని యువకుని ఆత్మహత్య



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం కుర్ణపల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు కడుపునొప్పి భరించలేక గురువారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గ్రామా నికి చెందిన ఈర్ల మల్లేష్(35) అనే యువ కుడు గత కొద్ది కాలంగా కడుపు నొప్పితో అనారోగ్యం పాలవగా మనస్తాపం చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మ హత్యకు యత్నించాడు.అయితే కొన ప్రాణాలతో ఉన్న ఆ యువకున్ని కుటుంబీకులు నిజా మాబాద్ పట్టణంలోని ఆసుపత్రికి తర లిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. ఈ మేరకు విషయాన్ని తెలుసు కున్న పోలీసులు గ్రామానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించారు. సంఘటనకు గల కారణాలను కుటుంబీ కులను అడిగి తెలుసుకున్నారు.పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తర లించారు. మృతుని భార్య సంధ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాక్లూర్ మండల జనవిజ్ఞాన కన్వీనర్ గా బోడ ప్రమోద్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల జన విజ్ఞానకన్వీనర్ గా, మాక్లూర్ మండల జ్యోతినగర్ (రామస్వామి క్యాంప్) కు చెందిన బోడ ప్రమోద్ గురువారం నియామకాయ్యారు.ఈ నియామకపత్రాన్ని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు,కోయేటి నర్సింలు అందజేశారు. ఈ సందర్భముగా నర్సింలు మాట్లాడుతూ,జనవిజ్ఞాన ఆశయాలు, లక్ష్యాల కోసం, సంస్థ అభివృద్ధికి, కృషి చేసి విద్యార్థుల్లో, ప్రజలలో మూఢనమ్మకాశలను ప్రాలాద్రోలి, మంచిసమాజం కోసం కృషి చేయాలని అన్నారు.

## ఎస్. ఐ. మధు బాబు ను మర్యాదపూర్వకంగా కలసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



టైమ్స్ ఆఫ్ వార్త - బొనకల్

బోనకల్ మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన కడగండ్ల మధుబాబును గురువారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మధుబాబు మాట్లాడుతూ మండలంలో ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చేదారులకు సమన్యాయం అందిస్తానని తెలిపారు సమస్యలు పరిష్కరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే మండల మీడియా ప్రతినిధులు,వివిధ రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి, కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు,గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ బడే, సహాయ కార్యదర్శి మందా సత్యానందం,కోశాధికారి షేక్ బాజీ షరీఫ్,సభ్యులు,షేక్ పెయింట్ సాహెబ్,మరసకట్ల సంజీవరావు,షేక్ మదర్ సాహెబ్,మాగీ ముఖేష్,నాగటి రాజశేఖర్,దారెల్లి రాకేష్,

## కాంగ్రెస్ లో చేరిన జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితయాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

బోధన్ నియోజకవర్గంలో బిఆరెస్ కు పెద్ద షాక్ తగిలింది. ఎడపల్లి మండలం బిఆరెస్ పార్టీకి చెందిన నిజామాబాద్ జడ్పీ వైస్ చైర్ పర్సన్ రజితాయాదవ్ దంపతులు గురువారం బిఅరెస్ పార్టీని వీడి కాంగ్రెపార్టీలో చేరారు.ఈ మేరకు బోధన్ ఎంఎల్ సుదర్శన్ రెడ్డి సమక్షంలో వీరు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన రజితాయాదవ్ బిఅరెస్ పార్టీ నుండి జడ్పిటిసిగా ఎన్నికై జడ్పి వైస్ చైర్ పర్సన్ పదవిని చేపట్టారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో బిఅరెస్ ను వీడి వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత కొంత కాలంగా వీరు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి యత్నిస్తుండగా నేడు అవకాశం రావడంతో వారు పార్టీ లో చేరారు. అదేబాటలో మరికొంతమంది నాయకులున్నట్లు తెలుస్తుంది.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు పులి శ్రీనివాస్,పార్టీ నాయకుడు బిల్లా రాంమోహన్, కామప్ప తదితరులు ఉన్నారు.


## విప్లవమే పునాదిగా మూడు విప్లవ పార్టీల విలీనం..వనమాల కృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ప్రజాతంత్ర విప్లవమే పునాదిగా ఉద్యమ నిర్మాణం చేయడానికి మూడు విప్లవ పార్టీలు వీలినమై ఒకే విప్లవ పార్టీగాఏర్పడిందని మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ పేర్కొన్నారు.ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... మూడు విప్లవ పార్టీల విలీన జాతీయ మహాసభలు మార్చ్ 3,4,5 తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరుగుతాయని, ప్రస్తుత పరిస్థితిలో బలమైన విప్లవోద్యమ నిర్మాణం అత్యవసరమని దాని కోసమే మూడు విప్ల పార్టీల వీలిన దిశగా అడుగులు వేశాయన్నారు.గ్రూపులుగా ఉన్న విప్లవ పార్టీలు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఐక్యం కావలసిన అవసరం ఎంతైనా ఉందనే ఆలోచనతో నాయకులు ఏకమయ్యారన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాదంతో దేశంలో ప్రజల మధ్య ఘర్షలను సృష్టిస్తూ ఉన్నదని ఇది ప్రమాదకరమని అన్నారు.కమ్యూనిస్టులందరూ కలిసి పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎంఎల్ ప్రజాపంతా రాష్ట్ర నాయకులు ఎం నరేందర్, ఎడపల్లి మండల కార్యదర్శి గుమ్మల గంగాధర్, డివిజన్ కార్యదర్శి రాజేశ్వర్, మండల నాయకులు బండారి లక్ష్మణ్, శ్రీపతి మల్లేష్, కొండ్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి ఫిబ్రవరి15, (టైమ్స్ అఫ్ వార్త ప్రతినిధి) :

శేరిలింగంపల్లి డివిజన్ లో గల లింగంపల్లి విలేజ్ వద్ద సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి గిరిజన బిడ్డల ఆరాధ్య దైవం అని వారి ఆసిస్సులతో గిరిజన బిడ్డలు అభివృద్ధిలో మరింత పురోగమించాలని అన్నారు.అదేవిధంగా సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి,విష్ణు,శ్రీనివాస్ నాయక్, మునియా నాయక్,గోపాల్ యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్,సుభాష్ రాథోడ్,సురేష్ రాథోడ్,అమర్ సింగ్,వెంకట్ రావు నాయక్,బాబు నాయక్,గోపాల్ చిన్న రాథోడ్,భాష్య నాయక్, దేవా నాయక్,రాజు నాయక్,గోపాల్ పవర్ సేవాలాల్ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (16-02-24)R_times of varha main (13-2).qxd 2/16/2024 6:14 AM Page 6



# హక్కుల సూర్యుడు డాక్టర్ జయ గోపాల్ సంస్మరణ సభను విజయవంతం చేయండి.



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

మూఢనమ్మకాలు, మూఢ విశ్వాసాల నిర్మూలనకు వ్యతిరేకంగా జీవితమంతా పోరాడిన ధీశాలి డాక్టర్ జయ గోపాల్ సంస్మరణ సభ ఈనెల 18 న వరంగల్ లో భారత నాస్తిక సమాజం మరియు సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం.ప్రపంచంలో మానవ హక్కులు హేననమవుతున్న తరుణంలో మానవ హక్కుల కోసం గొంతెత్తిన మానవతా సూర్యుడు కుల, మత, మూఢ విశ్వాసాలు ప్రజలను అభివృద్ధి నిరోదకం వైపు నడిపిస్తున్న తరుణంలో మానవులంతా మత,మూడ విశ్వాసాలను విడనాడి శాస్త్రీయ సమసమాజం కోసం పయనించాలని దారి చూపిన దిక్సూచి జయ గోపాల్. జయ గోపాల్ అనేక దేశాలలో జరుగుతున్న మత మూడ విశ్వాసాల వల్ల ప్రజలు నష్టపోతున్న తీరును నిరంతరం ప్రశ్నించేవారు, వాటి నిర్మూలన కోసం తుది శ్వాస వరకు కృషి చేశారు.ప్రపంచ యుద్ధాలలో మానవ హేననం జరుగుతున్న తరుణంలో అనేక దేశాధినేతలకు ఉత్తరాలు రాసి హక్కుల కార్యకర్తలకు అండగా పోరాడిన గొప్పవ్యక్తి.ఆ హక్కుల సూర్యుడిని స్మరించుకొని తన జ్ఞాపకాలను భవిష్యత్ తరాలకు అందించడం కోసం ఈనెల 18 ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు హన్మకొండ లోని బీమారం రోడ్డులో గల పెరియార్ భవన్లో భారత నాస్తిక సమాజం సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు, ఇంటర్నేషనల్ కమిటీ టూ ప్రొటెక్ట్ ఫ్రీ థింకర్స్ కోఆర్డినేటర్, అంతర్జాతీయ బ్రేవ్ మైండ్ అవార్డు గ్రహీత జయ గోపాల్ సంస్మరణ సభ జరుగుతుంది.ఈ కార్యక్రమానికి నాస్తిక,హేతువాద,మాన వతా వాదులు, ప్రజాస్వామిక, ప్రజాతంత్ర వ్యక్తులు, ప్రజా సంఘాల హక్కుల కార్య కర్తలు హాజరై జయ గోపాల్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఉద్యమా భివందనాలతో, చార్వాక..జాతీయ సమన్వయకర్త సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ 9347284111.

# కూకట్ పల్లి నూతన ఏసిపి ఏసిపి శ్రీనివాస్ ను కలసిన

## టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు...



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన ఏసిపి శ్రీనివాస్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం,కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్

# ఫజల్‌ను శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జయ శంకర్ కాలనీకి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి ఫజల్ బేగ్ జన్మదిన శుభసందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఫజల్ ను శాలువతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, వాసుదేవరావు, కటికరవి, పద్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫీ మోజులో సింహానికి బలి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్

తిరుపతి జూపార్క్‌లో విషాదం చోటుచేసుకుంది. లయన్ ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లిన వ్యక్తిపై సింహం దాడి చేసి చంపే సింది. తిరుపతిలోని జూపార్క్ సందర్శనకు వెళ్లిన వ్యక్తి సెల్ఫీ కోసం లయన్ ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లినట్లు తెలిసింది. సింహం అరుపులతో ఆ వ్యక్తి చెట్టు ఎక్కాడు. కానీ భయంతో అదుపు తప్పి కిందపడిపోయాడు. ఆ వ్యక్తిని గమనించిన సింహం అతడిపై ఒక్కసారిగా దూకి దాడి చేసింది. ఈ దాడిలో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం సింహం దాడిలో మృతి చెందిన మృతుడిని రాజస్థాన్‌కు చెందిన ప్రహ్లాద్ గుర్జర్‌గా గుర్తించారు. సింహాన్ని ఎన్‌క్లోజర్ కేజ్‌లో అధికారులు బంధించారు. సమాచారం అందుకున్న తిరుపతి రూరల్ పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఘటనపై డిఎస్పీ శరత్‌రాజ్ జూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. అయితే సెల్ఫీ దిగడానికి సింహాల ఎన్‌క్లోజర్‌లోకి వెళ్లిన సందర్శకుడు భయంతో చెట్టు ఎక్కి కింద పడినట్లు తెలుస్తోంది. సింహం నోటికి చిక్కడంతో బాధితుడి తల భాగాన్ని సింహం పూర్తిగా తినేసినట్లు తెలిసింది. రాజస్థాన్‌కు చెందిన ప్రహ్లాద్ గుర్జార్ వృత్తిరీత్యా డ్రైవర్ పనిచేస్తున్నాడు. మూడు రోజుల క్రితం హైదరాబాద్ నుండి టిక్కెట్ కొని బస్సులో తిరుపతి వచ్చినట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఆత్మహత్య చేసుకోవాలనే ఉద్దేశంతోనే నిషేదిత ప్రాంతమైన లయన్ ఎన్ క్లోజర్‌లోకి అతను దూకినట్లు జూ పార్క్ అధికారులు భావిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టమ్ నిమిత్తం రుయా ఆసుపత్రికి తరలించారు.

**ఇంతకు ముందు కూడా ఇలాంటి సంఘటనలు** : ఇలాంటి ఘటనలు ఇంతకు ముందు కూడా చాలానే జరిగాయి. హైదరాబాద్ జూలో కూడా ఒక వ్యక్తి ఇలానే పులి బోనులోకి వెళ్ళాడు. అయితే అదృష్టవశాత్తు అతని మీద పులి అటాక్ చేసే లోపే అతనిని జూ సిబ్బంది కాపాడారు. 2019 జనవరి 20న జిరాక్ పూర్ లో మొహేంద్ర చౌదరి జులాజికల్ పార్క్ లో 22 ఏళ్ల వ్యక్తిని సింహం ఇలానే చంపింది. పంజాబ్ రాష్ట్రంలోని మహేంద్ర చౌదరి జూపార్క్‌లో సింహాల దాడిలో ఓ వ్యక్తి మరణించిన ఘటన 2019 జూన్ 21న జరిగింది. ఘనా దేశంలో, పాకిస్తాన్‌లో, బహవాల్ పూర్‌లో ఇలా చోట్ల సింహం కేజ్‌లోకి మనుషులు వెళ్ళడం చనిపోవడం చోటు చేసుకున్నాయి.

# కార్మిక పక్షపాతి కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



కమ్యూనిస్టు నాయకుడిగా సబ్బండ వర్గాలు పీడిత ప్రజల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసిన కమ్యూనిస్టు యోధుడు బొమ్మ గాని ధర్మభిక్షం అని ప్రముఖ న్యాయవాది, జాతీయ గీత పనివారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధులు,మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని బొమ్మగాని ధర్మభిక్షం విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీని అగ్ర భాగాన నిలబెట్టడంలో ఆయన కృషి చిరస్మరణీయమన్నారు. గీత పని వారల సంఘం నేతృత్వంలో గౌడ కులస్తుల హక్కుల కోసం ఆయన చివరి వరకు పోరాటం కొనసాగించారన్నారు. పలు కార్మిక సంఘాల స్థాపనలో ప్రధాన పాత్ర పోషించి కార్మికపక్షపాతిగా గుర్తింపు తెచ్చుకున్నారని, సూర్యాపేట తో పాటు నల్లగొండ జిల్లాను కేంద్ర బిందువుగా మార్చడంలో ధర్మ బిక్షం సాగించిన కృషి ఎనలేనిది అన్నారు. నిజాం పై సాయుధ పోరాటం మొదలైన తర్వాత తుపాకి చేతబట్టి యుద్ధ రంగంలోకి దిగి సాయుధ పోరాటాన్ని విస్తరింపజేశారు. ఈ క్రమంలో ఆయన అరెస్టు అయ్యి ఐదేళ్లకు పైగా జైలు జీవితం గడిపిన సమయంలో జైల్లో ఏకంగా పది వేల మంది ఖైదీలతో సమ్మె చేయించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.

హైదరా బాద్ కొత్వాల్ రాజ్ బహదూర్ వెంకట్ రామ్ రెడ్డి తొలిసారిగా ఆయనను ధర్మభిక్షంగా సంబోధించారు. ఒక చేతితో దానం అడుగుతూ రెండో చేత్తో ధర్మం చేస్తున్న వ్యక్తి కేవలం బిక్షం కాదని ధర్మభిక్షం అంటూ పేర్కొనడంతో ఆ రోజు నుండి ఆయన పేరు ధర్మాభిక్షంగా స్థిరపడిపోయిందన్నారు. నల్లగొండ జిల్లాలో మొదటిసారి కార్మిక సంఘాన్ని కమ్యూనిస్టు పార్టీ సెల్ ను స్థాపించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, అధ్యక్షులు ప్రవీణ్ గౌడ్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ తూర్పునూరు ప్రవీణ్ గౌడ్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, సిపిఐ మండల నాయకులు కేతరాజు నరసింహ, యాదగిరి, ప్రసాద్, మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, నారాయణరెడ్డి, నారాయణ, వెంకన్న, పుల్లయ్య, చందన, నాగవల్లి, యాదగిరి, నిరంజన్, మహేందర్, దేవమ్మ, మధు, వినోద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ మోడీ వైఫల్యాలపై ప్రకటించేలా నేటి దేశవ్యాప్త కార్మికుల సమ్మె నేపథ్యంలో గ్రామీణ భారత్ బంద్ సదస్సు ర్యాలీ సభను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్ మెట్టు మండల సమితి ఆధ్వర్యంలో ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరి సింగ్ నాయక్, ఏఐటియుసి మండల అధ్యక్షులు ప్రసాద్ లు గురువారం అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని బొమ్మగాని ధర్మ బిక్షం విగ్రహం నుండి భారీ సంఖ్యలో సిపిఐ పార్టీ శ్రేణులు తరలిరాగ విజయవాడ జాతీయ రహదారిపై భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర నాయకులు అందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు.నేడు జరిగే గ్రామీణ బంద్ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిఓసి రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్ కుమార్,సిపిఐ పెద్ద అంబర్పేట్ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,వెంకన్న, ఏఐటీయూసీ అబ్దుల్లాపూర్మెట్ మండల కోశాధికారి కేతరాజు నరసింహ, ప్రజానాట్యమండలి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దిగోజు వేణుగోపాల చారి, నారాయణ, పుల్లయ్య, శ్రీనివాస్ సాగర్, మహిళా సమాఖ్య నాయకురాలు వట్టి నవనీత, దేవమ్మ, చందన, లక్ష్మి, కమాండర్స్ వినోద్ నాయక్,మధు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాషిపాక యాదగిరి జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి



గురువారం రోజు వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాషిపాక యాదగిరి పుట్టినరోజు సందర్భంగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ నివాసంలో యాదగిరి కి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ డాన్, మూకనన్న, కచ్చిగల్ల రమేష్, గ్యార శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్



టైమ్స్ ఆఫ్ వార్త - శేరిలింగంపల్లి

గురువారం రోజు సేవాలాల్ జయంతి సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ ,నేతాజీ నగర్ లో ఘనంగా నిర్వహించిన జయంతి ఉత్సవాల్లో బీజేపీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులర్పించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనుల కోసం పోరాడిన ధీరుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. గిరిజనులు ఆర్థికంగా, రాజకీయంగా ఎదుగుదలకు, అభున్నతి కోసం కృషి చేస్తున్నది.కృషి చేసేది భారతీయ జనతా పార్టీ మాత్రమేనని ధీమా వ్యక్తం చేశారు. ఒక గిరిజన మహిళను రాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్ , రాయుడు, దశరథ్ నాయక్ ,గణేష్ నాయక్ ,రాజు నాయక్ ,ప్రమోద్ నాయక్ ,సురేష్ నాయక్ ,విఠల్ నాయక్ ,శంకర్ నాయక్, శంకర్ ,అనిల్ నాయక్ , బాలరాజు ,స్థానిక కాలనీ వాసులు, ప్రజలుతదితరులు పాల్గొన్నారు.

# నేడే దేశవ్యాప్త బంద్‌ను విజయవంతంచేస్తాం

## కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను ప్రతిఘటించుదాం

## ఏఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పెట్టుబడి,బూర్జువ వర్గాలకు ఆర్థికంగా బలోపేతం చేస్తూ, గత పది సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక విధానాలతో పాటు కార్మిక వ్యతిరేక విధానాల అనుసరిస్తూన్నందులకు నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం దేశవ్యాప్తంగా నిర్వహించు సమ్మెను విజయవంతం చేయాలని ఎ ఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫిబ్రవరి 16న నిర్వహించబడే దేశవ్యాప్త కార్మిక సమ్మె - గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. కేంద్రలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో దేశంలో కార్మిక, రైతు,సమాన్య ప్రజల సంక్షేమాలను విస్మరించి బడా పారిశ్రామిక వేత్తల ప్రయోజనాల కోసం ఎర్ర తివాచీ వేసి పాలన కొనసాగిస్తున్నారాని ఆయన విమర్శించారు. గురువారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సమ్మెకు సంబందించిన గోడ పత్రికలను ఏఐటీయూసీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పరెట్ సంస్థల కోసం మోడీ ప్రభుత్వం 2.14 లక్షల కోట్ల బ్యాంకు అప్పులు మాఫీ చేసిందని, 2019నుండి 2022 వరకు 1 శాతం ఉన్న బడా వ్యాపారవేత్తలు వారి ఆదాయం 30 శాతం అభివృద్ధి చెందినదని నిషితగా విమర్శించారు. కానీ కార్మికులకు ఎలాంటి ప్రయోజనం జరగలేదని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం స్కీమ్ వర్కరల కు కనీసవేతనం 26 వేలు చెల్లించాలని,, ఆటో డ్రైవర్లకు జీవనభృతి నెలకు పదివేలు ఇవ్వాలని, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న భోజనం వంట కార్మికులకు నెలకు పదివేల వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఇన్సూరెన్స్, గ్రాడ్యుటి, పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ల పరం చేస్తున్నదని వ్యూహాత్మక సేల్ ఇండియా పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలను పెట్టు బారిసా పెట్టుబడిదారీ వ్యవస్థలకు కట్టబెట్టుతుందని అన్నారు. కార్మికులు మధ్యతరగతి ప్రజల్లో అత్యధికలు పాలసీధాలుగా ఉన్న ఎల్ఐసి వాటాలను అమ్మేందుకు సైతం విక్రయించేందుకు కుటిల ప్రయత్నాలను చేసిందని అన్నారు, సి పి ఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎనిమిదవ పే కమిషన్ను నియమించకుండా జాప్యం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకాన్ని పట్టణాలకు విస్తరించి ప్రతి వ్యక్తికి 200 రోజుల పని 600 రూపాయలు రోజువారి వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో సుమారు కోట్ల మంది పనిచేస్తున్న కేంద్ర స్కీములకు ప్రభుత్వ నిధుల్లో కోత పెట్టిందని కనీస వేతనాలు చెల్లించడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత అని వీటిని అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యతా రహితంగా వ్యవహరిస్తుందని అన్నారు.కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ పాలన లో జరిగిన కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాల వలన జరుతున్న నష్టం పై ఫిబ్రవరి 16 న దేశ వ్యప్తంగా సమ్మె లో అన్ని వర్గాల కార్మికులు, రైతులు సమ్మె లో పాల్గొని జయప్రదం చేశాల అందరూ కృషి చెయాన్నారు. ఈ కారక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, నాయకులు ఎడ్ల నరేష్, జిన్న కృష్ణ, పాండు, రమేష్, ఉపేందర్,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
16-02-2024



# లక్ష్యంతో చదివే విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకుంటారు

**జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



అహర్నిశలు ఉన్నత లక్ష్యాలతో విద్యను అభ్యసించిన విద్యార్థులు వారి వారి జీవితంలో ఉన్నత స్థానాలలో చేరుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కె జెండాకే అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పాఠశాల, ఇంటర్మీడియట్ వసతి గృహాల విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం ప్రేరణ తరగతులను నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.చదువుపై శ్రద్ధ చూపాలని, తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నందున వారి ఆశయాలకు అనుగుణంగా చదివి వారి కలలను నిజం చేయాలన్నారు. ఇందుకోసం ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది గొప్పవారి జీవితాలను గమనిస్తే చదువు, శిక్షణ, కఠోర శ్రమ, అకుంఠిత దీక్ష ఒక ఇంధనంగా ఉపకరించాయని అన్నారు. ఇప్పుడు సామాజిక మాధ్యమాల వాడకం పెరిగినందున విద్యార్థులు వాటిపై మొగ్గు చూపి తమ విలువైన సమయాన్ని కోల్పోతున్నారని అంటూ తమ భవిష్యత్తుకు అవసరం మేరకే సామాజిక అంశాలను వినియోగించుకోవాలని, అలా కాకుండా కాల క్షేపంగా మార్చుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. సామాజిక మాధ్యమాలతో పాటు తన బాల్య స్మృతులను గుర్తు చేస్తూ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్ధిని, విద్యార్ధులకు వసంత పంచమి కార్యక్రమం లో భాగంగా ఏర్పాటుచేసిన కార్యక్రమం లోపాల్గొన్న వక్తలు ప్రసంగించారు.విద్యార్థులు అవగాహనచేసుకొని జరుగబోయే పరీక్షలలో అందరూ ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులతో కోరారు.ఇంపాక్ట్ సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంపా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... బాల్య దశ నుంచే విద్యార్థులు జ్ఞాపకశక్తిని పెంపొందించుకునేందుకు, చదివిన ప్రతి ఔషాలను గుర్తుంచుకునే విధంగా, విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చు కోవాలని పిలుపునిచ్చారు. మంచిని స్నేహితులతో సాహసం చేస్తూ, చెడును దూరంగా ఉంచాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రమణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ వెంకటేశ్వర రెడ్డి, భువనగిరి మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు సి.రంగరాజన్, డా.పోరెడ్డి రంగయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ఫోన్‌ను బాధితునికి అందించిన ఎస్సై ప్రవీణ్ కుమార్

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం రామవరం గ్రామానికి చెందిన మధు ఆర్టీసీ బస్సులో డిసెంబర్ 2 వ తేదీన వరంగల్ కు వెళ్తుండగా ఆండ్రాయిడ్ ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ విషయంపై వర్ధన్నపేట పోలిస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేయగా వర్ధన్నపేట ఎస్ఐ ప్రవీణ్ కుమార్ సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫిబ్రవరి 15వ తేదీన ట్రెస్ చేసి బాధితుడికి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను అందించారు. దీంతో బాధితుడు మధు ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపి, ఆనందం వ్యక్తం చేశాడు.

# భువనగిరిలో కాపర్ వైరు, వాహనాల దొంగల అరెస్ట్

**14 కేజీల కాపర్ వైర్ రెండు వాహనాలు సీజ్**

టైమ్స్ఆఫ్ వార్త - యాదాద్రి

భువనగిరి పట్టణంలో ఇటీవల జరుగుతున్న వైర్ల దొంగ తనాలు, వాహనాల దొంగలను పట్టుకునేందుకు గాను టౌన్ క్రైమ్ ఎస్ఐ గురుస్వామి గౌడ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించాయి. ఈ నేపథ్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొత్తగా నిర్మిస్తున్న భవన సముదాయం నుండి 70 వేల విలువచేసే మూడు వేల ఆరు వందల మీటర్ల కరెంటు వైర్ ను దొంగలు అపహరించుకొని పోయినట్లు భువనగిరి పట్టణంలోని బహర్ పేటకు చెందిన గౌతం యాదవ్ అనే వ్యక్తి టౌన్ పోలీసులకు ఇటీవల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టౌన్ క్రైమ్ ఎస్ఐ వీరస్వామి గౌడ్ కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలో నెంబర్ లేని, బండి కాగితాలు లేని వాహనాలు తిరుగుతున్నాయని అందుకున్న సమాచారం మేరకు భువనగిరి జగదేవ్ పూర్ చౌరస్తాలో వాహనాల తనఖీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు టౌన్ క్రైమ్ ఎస్ఐ వీరస్వామి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలను అపి బండి కాగితాలు చూపమని వాహన చోదకులకు అదుగగా వారు తడబడుతూ పారిపోవడానికి ప్రయత్నిస్తున్న సందర్భంగా టౌన్ క్రైమ్ ఎస్సై వీరస్వామి వారిని అదుపులో తీసుకొని విచారణ చేపట్టారు. నిందితుడు ధనవత్ తిరుపతి చందానగర్ శేర్లింగంపల్లి రంగారెడ్డి జిల్లా వాసిగా, అతనితోపాటు అదుపులో ఉన్న అర్వ శ్రీను అలియాస్ కత్తి, అలియాస్ రాజు, చందానగర్,శేర్లింగంపల్లి వాసిగా తమ విచారణలో తేలినట్లు టౌన్ క్రైమ్ ఎస్ వీరస్వామి గౌడ్ వివరించారు. భువనగిరి హౌసింగ్ బోర్డ్‌లో కొత్తగా నిర్మిస్తున్న ఆవాసాల నుండి రాగి వైరును అపహరించుకుని పోయినట్లు తమ విచారణలో వారు నేరాలను ఒప్పుకున్నట్లు టౌన్ క్రైమ్ ఎస్ఐ వీరస్వామి గౌడ్ వివరించారు. దొంగలించిన కాపర్ వైర్ ను భువనగిరి పట్టణానికి చెందిన స్క్రాప్ షాప్ యజమాని గులాం ముస్తఫాకి విక్రయించినట్లు వారు చేసిన నేరాలను ఒప్పుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితుల నుండి 40 కేజీల కాపర్ వైర్ తో పాటు, యాక్టివా మోటార్ సైకిల్, డియో మోటార్ సైకిళ్లను సీజ్ చేసి టౌన్ స్టేషన్ కు తరలించినట్టు ఎస్సై క్రైమ్ స్వామి గౌడ్ తెలిపారు చట్ట విరుద్ధంగా స్క్రాప్ దుకాణదా దారుడు గులాం ముజితబ అనువారలను అదుపులో తీసుకొని విచారణ చేపట్టామన్ను, నిందితుడి నుండి 14 కేజీల కాపర్ వైర్, యాక్టివా ద్విచక్రవాహనం నంబర్ నంబర్. టిఎస్ 16 ఈ హెచ్4565, ఎస్ బి.హెచ్ ను లతోపాటు మరో డియో వాహనం. టీఎస్ 08, జి వై 62 71 వాహనాలను సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ క్రిమినల్ కేసు, రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి,భువనగిరి రాచకొండ డిసిపి రాజేష్ చంద్ర, ఏసీపి సాయి వెంకట్ రెడ్డి, సీఐ సురేష్ కుమార్, టౌన్ సిబ్బంది క్రైమ్ సిబ్బంది తానుచేపట్టిన పరిశోధన లో పాల్గొన్నట్లు క్రైమ్ ఎస్సై వీరస్వామి గౌడ్ తెలిపారు.

# సారాయి.. పల్లెలు..?

- గుట్టుగా సాగుతున్న దందా
- తండాలు, మారుమూల గ్రామాలలో విచ్చలవిడిగా అమ్మకాలు
- సారాయితో చిద్రమౌతున్న నిరుపేద కుటుంబాలు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ శాఖ







టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు మండలంలో గుడుంబా రక్కసి కోరలు చాస్తుంది. పేదలు రోజుకూలీల జీవితాలు నాశనం చేస్తూ వారి కుటుంబాలను రోడ్డున పడేస్తుంది. గుడుంబాతో మండలంలోని పల్లెలు సారాయి పల్లెలుగా మారుతున్నాయి.తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఆనాటి ప్రభుత్వం గుడుంబాపై ఉక్కుపాదం మోపింది. సారా తయారీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు వ్యాపారులు, తయారీదారులపై ఎక్సైజ్‌శాఖ పీడీయాక్ట్‌లు నమోదు చేసింది. దీంతో జిల్లాలో సారాయి తయారీ పూర్తిగా బంద్ అయింది. దీంతో పని పూర్తయిందని అధికారులు భావించి క్షేత్రస్థాయి విధులను పక్కనపెట్టారు. ఇదే అదునుగా భావించిన అక్రమార్కులు మళ్లీ గుడుంబా (సారా) తయారీ, అమ్మకాలు ప్రారంభించారు. ప్రధానంగా పల్లెలు,తండాలు అనే తేడా లేకుండా మద్యం ప్రియులు మందుచుక్క కోసం వెంపర్లాడుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఇదే సమయంలో తండాలు, మారుమూల గ్రామాల్లో గుడుంబా రక్కసి చాపకింద నీరులా విస్తరించింది. యువకులు సైతం మద్యానికి బానిసలై ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారు. మద్యానికి బానిసలైన యువకులు యుక్త వయస్సులోనే వృద్ధులుగా మారటం వల్ల కుటుంబ పోషణ మహిళలపై పడుతుంది. మరికొందరైతే నడి వయస్సులోనే మద్యం సేవించి మృత్యువాత పడటంతో కుటుంబ పోషణ బరువై వారి పిల్లలు అనాథలుగా మారుతున్న వైనం జిల్లాలోని అనేక గ్రామాల్లో చేసుకుంటుంది. ఇంత జరుగుతున్నా గుడుంబాను నియంత్రించే ఆబ్కారీ శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించటం వల్ల ఇదంతా చోటు చేసుకుంటుందని పలు గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. చిన్న గూడూరు మండల పరిధిలోని పది గ్రామ పంచాయతీల్లో ఎక్కడ చూసినా గుడుంబా గుప్పు మంటుంది. పట్టపగలు పనులు చేయాల్సిన యువకులు నాటుసారాకు బానిసలు కావటంతో పనులు వదిలేసి గుడుంబా సెంటర్లకే ప్రాధాన్యత ఇవ్వటం మొదలైంది. ఈ తరుణంలో గుడుంబాకు బానిసలైన యువకులు కుటుంబ పోషణను పట్టించుకోకుండా జులాయిలుగా తిరుగుతున్నారు.వీరి వల్ల మద్యం మత్తులో ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని ఇటీవల కాలంలో అనేక ప్రాంతాల్లో మత్తులో ఆడ పిల్లలపై జరుగుతున్న అరాచకాలను చూసి ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గుడుంబా నియంత్రించక పోతే అనేక అనర్థాలకు దారి తీయొచ్చునని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.దీంతో ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పొద్దస్తమానం కాయకష్టం చేసి డబ్బులు సంపాదించిన భార్య పిల్లలతో తగాదా పడి డబ్బులు లాక్కొని మద్యం సేవించి భార్యలపై దాడులకు పాల్పడుతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇంత జరుగుతున్నా గుడుంబాను నియంత్రించేం దుకు ఆబ్కారీ శాఖ సిద్ధంగా లేకపోవటం పలు విమర్శలకు తావిస్తోంది. వీటిని నియంత్రిం చేందుకు ఆబ్కారి శాఖ చర్యలు చేపట్టకపోవటం శోచనీయంగా మారింది. ఇప్పటికైనా ఆబ్కారీ శాఖ గుడుంబా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహిం చి ప్రజల ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉందని ప్రజలు అభిప్రాయం పడుతున్నారు.

# నూతన అగ్రిటెక్ వ్యవసాయ ఉత్పత్తులు యాంత్రికరణపై అవగాహన సదస్సు

**రైతులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలి**

**వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి రాంనరసయ్య**

టైమ్స్ఆఫ్ వార్త - వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం అంబేద్కర్ నగర్, బండౌతపురం గ్రామాలలో రైతులకు అగ్రిటెక్ 2024 వ్యవసాయ ఉత్పత్తులు, వాటి పునరుత్పత్తి వ్యవసాయ యాంత్రికరణ, రైతు ఉత్పాదన సంస్థలు ఎఫ్.బి.ఓ. అగ్రి స్టార్టప్ ల గురించి ఫిబ్రవరి 16 నుండి 18 వరకు హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో చర్చలు నిర్వహించబడతాయనీ వర్ధన్నపేట మండల వ్యవసాయ అధికారి రాంనరసయ్య గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రిటెక్ 2024 వ్యవసాయ ఉత్పత్తుల పునరుత్పత్తి యాంత్రికరణపై సాంకేతిక అభివృద్ధి ప్రదర్శనలు జరుపబడతాయని అగ్రి టెక్నాలజీ ఇన్నోవేషన్ సమావేశాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విత్తనాలు, ఎరువు, వ్యవసాయ రసాయనాలు, వ్యవసాయం పరికరాలు, సేంద్రియ వ్యవసాయం, వ్యవసాయంలో డిజిటల్ సాంకేతికతలపై రెండు రోజుల కాన్ఫరెన్స్ సెషన్లు జరుగుతాయని అన్నారు. ఈ సదవకాశాన్ని మండలంలోని రైతులు ఉపయోగించుకుని లబ్ధిపొందాలని ఏఓ రాంనర్సయ్య రైతులకు విజ్ఞప్తి చేశారు.



# గురుకులాలన్నీ ఒకే గొడుగు కిందకు

(మొదటి పేజీ తరువాయి)..

వారి కోసం వసతులు ఏర్పాటు చేయాలన్న బాధ్యత ప్రభుత్వాలపై లేదా.. లక్షల కోట్ల బడ్జెట్ కలిగిన మిగులు రాష్ట్రమైన తెలంగాణలో పదేండ్ల కాలంలో రూ.15.5లక్షల కోట్లు కేసీఆర్ చేతికి వచ్చినా ఎందుకు ఆ పిల్లలకు వసతులు ఏర్పాటు చేయలేదు" అని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అందుకే గురుకుల పాఠశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తామని చెప్పారు. 20ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అన్ని రకాల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామని, కొడంగల్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నామని చెప్పారు. "ఈ మోడల్‌ను అన్ని నియోజకవర్గాల్లో ఆచరణలోకి తీసుకొస్తాం. ఇందుకు కావాల్సిన స్థలాలను సేకరించాలని వేదికపై నుంచే అధికారులను ఆదేశిస్తున్నా' అని అన్నారు. కొత్తగా నియామకమైన ప్రభుత్వ గురుకులాల ఉపాధ్యాయులకు(పీజీటీలు, పీడీలు, లైబ్రేరియన్లు) నియామక పత్రాలను గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎస్ శాంతి కుమారితో కలిసి సీఎం అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాల విషయంలో పదేండ్లు బీఆర్ఎస్ నిర్లక్ష్యం వహించిందన్నారు. 30లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు చేపడుతున్నామని చెప్పారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీలో నియామకాలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. "త్వరలోనే గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తాం. 3,650 రోజులు అధికారంలో ఉండి మీరు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు. తమ ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లో 25వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టాం.. మీరు ఉరితాళ్లు కట్టుకుని వేలాడినా.. ఇంకేం చేసినా.. ప్రజలు మీపై సానుభూతి చూపరని" అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తండాలు, మారుమూల ప్రాంతాల్లో ఉన్న 6,450 పాఠశాలలను మూసేశారని, పేదలకు విద్యను దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టి పేదలకు విద్య అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంటే.. మామా అల్లుళ్లు మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారన్నారు. నువ్వు రాజీనామా చెరు నేను చేసి చూపిస్తా అని హరీశ్‌రావు అంటున్నారని, ఆయనను చూస్తుంటే.. మరో ఔరంగజేబులా కనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేండ్లు మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. మేడిగడ్డపై చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రాకుండా పారిపోయిండ్రని.. దశ బాగుంటే దిశతో పని లేదన్నారు. ప్రజలకు ఏం ద్రోహం చేశారో ఇప్పటికైనా కేసీఆర్ తెలుసుకోవాలని సూచించారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 1971లో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా పీవీ నరసింహారావు సర్వేల్‌లో గురుకుల పాఠశాలను ప్రారంభించారని, ఆ గురుకులంలో నుంచి వచ్చిన బుర్ర వెంకటేశం, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ వంటి ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు విదేశాల్లోనూ ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. అప్పట్లో 32 ఉంటే.. ఇప్పుడు రాష్ట్రంలో 1022 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు ఉన్నాయన్నారు. దాదాపు 6.85లక్షల మంది విద్యార్థులు చదివే సంస్థలుగా గురుకులాలు ఎదిగాయన్నారు. 2004-14 మధ్య మెస్ చార్జీలు అన్నీ గ్రీన్ చానల్ ద్వారా పేమెంట్ అయ్యేవని, 2014 తర్వాత రెండేండ్ల వరకు మెస్ చార్జీలు రాక నాణ్యత కొరవడిందన్నారు. సీఎం నాయకత్వంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల ప్రతి మెస్ చార్జీలను గ్రీన్ ఛానల్ ద్వారా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామన్నారు. తమ ప్రభుత్వానికి అండగా ఉండాలని, కొత్తగా నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు.

# హస్తం హస్తగతం అయ్యేనా?

(మొదటి పేజీ తరువాయి)..

పలికితే కోరం ఏర్పడినది. మున్సిపాలిటీ హస్తం హస్తగతం చేసుకోవాలంటే మరో ఆరు మంది కౌన్సిలర్ల తోపాటు ఇద్దరు స్వతంత్ర కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో జరగబోయే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల కోసం నిర్వహించబోయే సమావేశానికి భువనగిరి ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఏర్పాటు చేయకపోతే పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటిస్తే భువనగిరి మున్సిపాలిటీ మరో మారు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో పోయే ఆస్కారం మెండుగా కనిపిస్తుంది. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవ తీసుకొని మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక నిర్వహించడంలో వెనకడుగు వేస్తున్నట్లు ప్రజలు భావిస్తున్నట్లు తెలిసింది, చైర్మన్ పదవి కాంగ్రెస్ పార్టీ హస్త గతం చేసుకుంటే వైస్ చైర్మన్ పదవి వారికి మద్దతు పలికే కౌన్సిలర్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. ఈనెల 16న ఎన్నికల లోకల్ బాడీస్ స్టేట్ ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేస్తే ఈ నెల 19న మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

# రాజ్యసభకు ముగ్గురు ఏకగ్రీవం?



15 రాష్ట్రాలకు చెందిన 56 మంది రాజ్యసభ స భ్యుల ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 27వ తేదీన పోలింగ్ జరగనుంది. తెలంగాణలో మూడు స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. బిఆర్ఎస్ ఎంపిలైన వద్దిరాజు రవిచంద్ర, బడుగుల లింగయ్య యాదవ్, జోగినపల్లి సంతోష్ కుమార్‌ల పదవీ కాలం ముగియడంతో వారి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం,
16-02-2024


## విరాట్ కోహ్లీకి మద్దతుగా నిలిచిన బీసీసీఐ!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యక్తిగత కారణాలతో ఇంగ్లండ్ సిరీస్‌కు దూరమైన విషయం తెలిసిందే. కీలక టెస్ట్ సిరీస్, అందులోనూ సుదీర్ఘ సిరీస్ అయినా విరాట్ ఒక్క మ్యాచ్ కూడా ఆడకపోవడంతో సోషల్ మీడియాలో ఎన్నో రూమర్స్ వస్తున్నాయి. విరాట్ ఉన్నపళంగా ఇన్ని రోజులు జట్టుకు ఎందుకు దూరమయ్యాడు అనే విషయంపై క్లారిటీ లేదు. అయితే ఇంగ్లండ్ సిరీస్‌కు విరాట్ దూరం కావడాన్ని బీసీసీఐ సమర్థించింది. కోహ్లీ అకారణంగా సెలవులు తీసుకోడని అతడికి మద్దతుగా నిలిచింది. బుధవారం రాజ్‌కోట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సౌరాష్ట్ర క్రికెట్ సంఘం స్టేడియం పేరును బీసీసీఐ మాజీ కార్యదర్శి 'నిరంజన్ షా' మైదానంగా మార్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీసీసీఐ కార్యదర్శి జై షా.. విరాట్ కోహ్లీ సెలవులు తీసుకోవడంపై స్పందించాడు. 'ఏ ఆటగాడు అయినా 15 ఏళ్ల కెరీర్‌లో వ్యక్తిగత సెలవు తీసుకోకపోతే వాటిని అడిగి వాడుకోవడం అతడి హక్కు. విరాట్ కోహ్లీ కారణం లేకుండా వ్యక్తిగత సెలవులు అస్సలు తీసుకోడు. అతడు ఆ రకం కాదు. మేం మా ఆటగాళ్లను నమ్ముతాం. అన్ని విధాలుగా వారికి అండగా ఉంటాం' అని జై షా చెప్పాడు. రోహిత్ శర్మ వచ్చే టీ20 ప్రపంచకప్‌లో నాయకత్వం వహిస్తాడని బీసీసీఐ కార్యదర్శి జై షా స్పష్టం చేశాడు. దాంతో 2024 టీ20 ప్రపంచకప్‌లో రోహిత్ ఆడుతాడా? లేదా? అన్న ప్రశ్నకు తెరపడింది. అయితే విరాట్ కోహ్లీ పొట్టి టోర్నీలో ఉంటాడా? అనే విషయాన్ని మాత్రం జై షా చెప్పలేదు. విరాట్ గురించి అడగ్గా.. అతడి గురించి తర్వాత మాట్లాడుకుందాం అని సమాధానం చెప్పకుండా దాటవేశాడు. అయితే ఫుల్ ఫామ్ మీదున్న కోహ్లీ టీ20 ప్రపంచకప్ లో కచ్చితంగా ఆడనున్నాడు. ఈ కార్యక్రమంలో జై షాతో పాటుగా బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ పాల్గొన్నారు.

## రెజ్లింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాపై చర్య తీసుకోల్సిందే

భారత రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పై చర్య తీసుకోవాలని యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ను భారత రెజ్లర్ బజరంగ్ పునియా డిమాండ్ చేశాడు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కు ఈ మేరకు బహిరంగ లేఖ రాశాడు. ఇటీవల వరల్డ్ రెజ్లింగ్ ఇండియన్ రెజ్లింగ్ అసోసియేషన్ నుంచి నిషేధాన్ని ఎత్తివేసింది. వరల్డ్ రెజ్లింగ్ ఎన్నికలు లేనందున ఇండియన్ అసోసియేషన్‌ను నిరవధికంగా నిషేధించింది. ఇప్పుడు భారత యూనియన్‌పై చర్యలు తీసుకోవాలని బజరంగ్ పునియా డిమాండ్ చేశారు. ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్ పునరుద్ధరణకు సంబంధించి రాస్తున్నట్లు తెలిపాడు. భారత రెజ్లర్ తన లేఖలో, 'ఈ నిర్ణయం భారతీయ రెజ్లింగ్ ఫెడరేషన్ ద్వారా భారతీయ రెజ్లర్లను వేధింపులు, బెదిరింపుల పరిధిలోకి తెచ్చింది. అదే ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్‌ను యువజన మంత్రిత్వ శాఖ నిషేధించిందని మీ దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నం. 2023 డిసెంబర్ 27న స్పోర్ట్స్ బాధ్యతలు స్వీకరించిన కొద్ది రోజులకే తీవ్ర ఆరోపణల కారణంగా సస్పెండ్ చేశారు అంటూ రాసుకొచ్చాడు. అదే విధంగా భారత రెజ్లర్ తాను చెప్పదలుచుకున్న మొత్తం విషయాన్ని తన లేఖలో సమర్పించాడు. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ మంగళవారం (ఫిబ్రవరి 13) ఇండియన్ రెజ్లింగ్ ఫెడరేషన్ నుంచి నిషేధాన్ని ఎత్తివేసిన సంగతి తెలిసిందే. వరల్డ్ రెజ్లింగ్ ఆగస్ట్ 23, 2023న ఇండియన్ అసోసియేషన్ సభ్యత్వాన్ని నిరవధికంగా రద్దు చేసింది. నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహించకపోవడమే భారత సమాఖ్య సభ్యత్వం రద్దుకు కారణమైంది. ఇండియన్ యూనియన్ ఎన్నికలకు 6 నెలలుగా సిద్ధమైంది. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ఫిబ్రవరి 9న ఒక సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో అందరినీ పరిగణనలోకి తీసుకుని, ఇండియన్ రెజ్లింగ్ అసోసియేషన్ నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని నిర్ణయించారు. అంతే కాకుండా రెజ్లర్లను ఎలాంటి అభిమానం లేకుండా అన్ని విధాలుగా టోర్నీలో పాల్గొనేలా చేస్తామని యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్‌కు ఇండియన్ ఫెడరేషన్ లిఖితపూర్వక హామీ ఇస్తుందని కూడా తెలిపారు.

## గాల్లోకి దూకి ఒంటి చేత్తో క్యాచ్ పట్టేశాడు



హామిల్టన్ వేదికగా న్యూజిలాండ్-దక్షిణాఫ్రికా జట్ల మధ్య రెండో టెస్టు జరుగుతోంది. ఈ టెస్టులో మూడో రోజైన గురువారం, న్యూజిలాండ్ ఆల్ రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ కీగన్ పీటర్సన్ ఇచ్చిన అద్భుతమైన క్యాచ్ పట్టాడు. ఫిలిప్స్ ఈ మిడ్ ఎయిర్ క్యాచ్ కారణంగా, ఐదో వికెట్‌కు పీటర్సన్, డేవిడ్ బెడింగ్‌హామ్ మధ్య 98 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 60వ ఓవర్‌లో ఈ అద్భుతమైన క్యాచ్ లభించింది. కివీస్ ఫాస్ట్ బౌలర్ మాట్ హెన్రీ ఆఫ్ స్టంప్ వెలుపల లెంగ్త్ బాల్ బౌలింగ్ చేశాడు. కీగన్ పీటర్సన్ ఈ బంతిని కట్ చేశాడు. కానీ, బంతిని కిందకు దించలేకపోయాడు. బంతి నేరుగా లేన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న గ్లెన్ ఫిప్స్ వైపు రాకెట్ వేగంతో వెళ్లింది. కొద్ది క్షణాల్లోనే ఫిలిప్స్ గోల్ కీపర్ లాగా గాలిలోకి దూకి ఒంటి చేత్తో క్యాచ్ పట్టాడు. ఫిలిప్స్ మొదటి ఇన్నింగ్స్‌లో కూడా ఫార్చ్యూన్ మిడ్-ఎయిర్ క్యాచ్‌ను తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో ఇప్పటి వరకు 4 క్యాచ్‌లు అందుకున్నాడు. మ్యాచ్ గురించి చెప్పాలంటే.. రెండో ఇన్నింగ్స్‌లో డేవిడ్ బెడింగ్‌హామ్ సెంచరీ కారణంగా హామిల్టన్ టెస్టులో దక్షిణాఫ్రికా జట్టు న్యూజిలాండ్‌కు 267 పరుగుల లక్ష్యాన్ని అందించింది. బెడింగ్‌హామ్ 110 పరుగుల ఇన్నింగ్స్ కారణంగా, దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 235 పరుగులు చేసి, మొదటి ఇన్నింగ్స్‌లో 31 పరుగుల ఆధిక్యం ఆధారంగా ఆతిథ్య దేశానికి 267 పరుగుల లక్ష్యాన్ని అందించింది. 267 పరుగుల లక్ష్యంతో బరిటోకి దిగిన న్యూజిలాండ్ మూడో రోజు ఆట ముగిసే సమయానికి 13.5 ఓవర్లలో 1 వికెట్ నష్టానికి 40 పరుగులు చేసింది. టామ్ లాథమ్ 21 పరుగులతో నాటౌట్ గా వెనుదిరిగాడు. 17 పరుగుల వద్ద డెవాన్ కాన్వే అవుటయ్యాడు. అతని వికెట్ పడిన వెంటనే, అంపైర్ మూడవ రోజు ఆటను ముగించాలని నిర్ణయించుకున్నాడు.

# రోహిత్ శర్మ అద్భుతమైన బ్యాటింగ్



ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ సెంచరీ సాధించి ప్రత్యేక రికార్డు సృష్టించాడు. ఈ దశలో జాగ్రత్తగా బ్యాటింగ్ చేస్తూ క్రీజులో నిలిచిన రోహిత్ శర్మ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. తొలి షాక్ నుంచి జట్టును గట్టెక్కించే బాధ్యత తీసుకున్న రోహిత్ శర్మ.. రవీంద్ర జడేజాతో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. రాజ్‌కోట్‌లో ఇంగ్లండ్‌పై రోహిత్ శర్మ సెంచరీ మాత్రమే కాదు.. సౌరవ్ గంగూలీని కూడా వదిలేశాడు. రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా క్రికెట్ స్టేడియంలో ఇంగ్లండ్‌తో జరుగుతున్న 3వ టెస్టు మ్యాచ్‌లో రోహిత్ శర్మ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచాడు. ఈ మ్యాచ్‌లో భారత జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు శుభారంభం లభించలేదు. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (10) తొందరగానే ఔట్ కాగా, శుభమన్ గిల్ (0) వికెట్ కోల్పోయాడు. రజత్ పాటీదార్ (5) వచ్చినంత త్వరగానే పెవిలియన్ చేరాడు. ఈ దశలో జాగ్రత్తగా బ్యాటింగ్ చేస్తూ క్రీజులో నిలిచిన రోహిత్ శర్మ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. తొలి షాక్ నుంచి జట్టును గట్టెక్కించే బాధ్యత తీసుకున్న రోహిత్ శర్మ.. రవీంద్ర జడేజాతో కలిసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాడు. రాజ్‌కోట్‌లో ఇంగ్లండ్‌పై రోహిత్ శర్మ సెంచరీ మాత్రమే కాదు.. సౌరవ్ గంగూలీని కూడా వదిలేశాడు. రాజ్‌కోట్ సెంచరీ తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో భారతీయుడిగా రోహిత్ శర్మ నిలిచాడు. ఈ విషయంలో సౌరవ్ గంగూలీని 5వ స్థానానికి నెట్టాడు. ఇప్పుడు ఈ జాబితాలో రోహిత్ కంటే ముందు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రాహుల్ ద్రవిడ్ మాత్రమే ఉన్నారు. టీమిండియా తరపున 485 ఇన్నింగ్స్‌లు ఆడిన సౌరవ్ గంగూలీ మొత్తం 18433 పరుగులు చేశాడు. ఇందులో 38 సెంచరీలు, 106 అర్ధశతకాలు సాధించాడు. ఇప్పుడు రోహిత్ శర్మ తన 494వ ఇన్నింగ్స్ ద్వారా 18587ం పరుగులు సాధించాడు. తద్వారా భారతదేశం తరపున అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన 4వ బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఈ జాబితాలో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ అగ్రస్థానంలో ఉన్నాడు. సచిన్ భారత్ తరపున 782 ఇన్నింగ్స్‌లు ఆడి 100 సెంచరీలు, 164 అర్ధసెంచరీలతో మొత్తం 34357 పరుగులు చేశాడు. దీంతో అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు.

# అరుదైన రికార్డు నెలకొల్పిన సర్ఫరాజ్ ఖాన్

దేశవాళీ క్రికెటర్ సర్ఫరాజ్ ఖాన్ ఎట్టకేలకు భారత్ తరపున అరంగేట్రం చేశాడు. రాజ్‌కోట్ వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న మూడో టెస్టు తుది జట్టులో సర్ఫరాజ్ చోటు దక్కించుకున్నాడు. టీమిండియా స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే చేతుల మీదగా అతడు టెస్టు క్యాప్‌ను అందుకున్నాడు. దాంతో సర్ఫరాజ్ అరుదైన రికార్డు నెలకొల్పాడు. భారత్ తరపున అరంగేట్రం చేసే సమయానికి.. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అత్యధిక బ్యాటింగ్ సగటు ఉన్న ఆరో భారత బ్యాటర్‌గా నిలిచాడు. భారత్ తరపున అరంగేట్రం చేసే సమయానికి ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో వినోద్ కాంబ్లీ అత్యధిక బ్యాటింగ్ సగటును కలిగి ఉన్నాడు. కాంబ్లీ జాతీయ జట్టులోకి అడుగుపెట్టే ముందు 27 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 88.37 సగటుతో పరుగులు చేశాడు. సర్ఫరాజ్ ఖాన్ 45 మ్యాచ్‌ల్లో 69.85 సగటుతో రన్స్ చేశాడు. ఈ క్రమంలో శుబ్‌మన్ గిల్‌ను అధిగమించి.. సచిన్ టెండుల్కర్ తర్వాతి స్థానాన్ని ఆక్రమించాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో ఇప్పటివరకు 45 మ్యాచ్‌లు ఆడిన సర్ఫరాజ్.. 3,912 పరుగులు చేశాడు. ఇందులో 14 సెంచరీలు, 11 అర్ధ శతకాలు ఉన్నాయి. రాజ్‌కోట్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులో సర్ఫరాజ్ ఖాన్ ఇంకా బ్యాటింగ్‌కు రాలేదు. సర్ఫరాజ్ అయిదో స్థానంలో బ్యాటింగ్‌కు దిగాల్సి ఉంది. 33 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయిన భారత్ పీకల్లోతు కష్టాల్లో పడింది. ఒత్తిడిలో సర్ఫరాజ్‌ను బ్యాటింగ్‌కు పంపొద్దని భావించిన టీమ్ మేనేజ్మెంట్.. రవీంద్ర జడేజాను ఆ స్థానంలో దించింది. ఇది భారత జట్టుకు కలిసొచ్చింది. రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా కలిసి ఇప్పటివరకు 75 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో అత్యధిక బ్యాటింగ్ సగటు ఉన్న బ్యాటర్లు:

వినోద్ కాంబ్లీ - 88.37 (27 మ్యాచ్‌లు)
ప్రవీణ్ ఆమ్రే - 81.23 (23 మ్యాచ్‌లు)
యశస్వి జైస్వాల్ - 80.21 (15 మ్యాచ్‌లు)
రుషి మోదీ - 71.28 (38 మ్యాచ్‌లు)
సచిన్ టెండుల్కర్ - 70.18 (9 మ్యాచ్‌లు)
సర్ఫరాజ్ ఖాన్ - 69.85 (45 మ్యాచ్‌లు)
శుబ్‌మన్ గిల్ - 68.78 (23 మ్యాచ్‌లు)



# 29-26 తేడాతో పుణె విజయం



ఫిబ్రవరి 14న, ప్రో కబడ్డీ 10వ సీజన్ (%ూఖూ% 10) 121వ మ్యాచ్ బెంగాల్ వారియర్స్ వర్సెస్ పుణెరి పల్టాన్ మధ్య జరిగింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో పుణె 29-26 తేడాతో విజయం సాధించి పాయింట్ల పట్టికలో మొదటి స్థానానికి చేరుకుంది. బెంగాల్ ఇప్పటికీ ఏడో స్థానంలో ఉంది. పుణెరి పల్టాన్ తరపున 10 ఈ మ్యాచ్‌లో, ఆకాష్ షిండే రైడింగ్‌లో సూపర్ 10 స్కోర్ చేశాడు. గరిష్టంగా 10 రైడ్ పాయింట్లు తీసుకున్నాడు. డిఫెన్స్‌లో, అభినేష్ నదరాజన్ గరిష్టంగా 4 ట్యాకిల్ పాయింట్లు సాధించాడు. బెంగాల్ వారియర్స్ తరపున, రైడింగ్‌లో, నితిన్ కుమార్ గరిష్టంగా 5 రైడ్ పాయింట్లు, డిఫెన్స్‌లో శుభమ్ షిండే, వైభవ్ గార్జేలు తలో రెండు ట్యాకిల్ పాయింట్లు సాధించారు. ఏడో సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచిన బెంగాల్ వారియర్స్‌కు ఈ మ్యాచ్ చాలా ముఖ్యమైనది. అయితే, వారి సొంత లెగ్‌లోని చివరి మ్యాచ్‌లో ఓటమితో పెద్ద దెబ్బ తగిలింది. ఈ ఓటమితో పీకేఎల్ 10కి దూరమయ్యే అంచనాలు భారీగా పెరిగాయి. బెంగాల్ తదుపరి రౌండ్‌కు వెళ్లాలంటే, హర్యానా స్టీలర్స్ అన్ని మ్యాచ్‌లలో భారీ తేడాతో ఓడిపోవాలి. ఈ మ్యాచ్‌లో పుణెరి పల్టన్, కెప్టెన్ అస్లాం ఇనామ్‌దార్, మోహిత్ గోయత్, సంకేత్ సావంత్‌లను ప్రారంభ 7 నుంచి దూరంగా ఉంచడం ద్వారా యువ ఆటగాళ్లకు అవకాశం ఇచ్చింది. అయితే, జట్టు తన కీలక ఆటగాళ్లను ఏమాత్రం కోల్పోకుండా మ్యాచ్ ప్రారంభం నుంచి తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. బెంగాల్ జట్టు ఆరో నిమిషంలోనే ఆలౌట్ అయింది. ఆలౌట్ అయిన సమయంలో వారియర్స్ బోనస్ ద్వారా మ్యాచ్‌లో మొదటి పాయింట్‌ను పొందిందంటే పూణే ఆధిపత్యాన్ని అంచనా వేయవచ్చు. పల్టాన్ అర్ధభాగంలో తమ ఆధిక్యాన్ని కొనసాగించింది. 20 నిమిషాలు ముగిసే సమయానికి 18-9తో ఆధిక్యంలో ఉంది. రెండవ అర్ధభాగంలో, బెంగాల్ వారియర్స్ పునరాగమనం చేయడానికి ప్రయత్నించింది. పుణెరి పల్టన్‌ను ఒకసారి ఆలౌట్ చేయడం ద్వారా అంతరాన్ని గణనీయంగా తగ్గించింది. అయితే, రెండో అర్ధభాగంలో ఒక్క పాయింట్ కూడా సాధించడంలో వారి డిఫెన్స్ సఫలం కాకపోవడంతో మరోవైపు కెప్టెన్ మణీందర్ సింగ్ రైడింగ్‌లో ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఈ కారణంగా, దగ్గరగా వచ్చినప్పటికీ, బెంగాల్ వారియర్స్ ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా పుణెరి పల్టాన్ 5 ముఖ్యమైన పాయింట్లు సాధించి అగ్రస్థానానికి చేరుకుంది. బెంగాల్ ఒక్క పాయింట్‌తో సంతృప్తి చెందాల్సి వచ్చింది. వెటరన్ కెప్టెన్ మణిందర్ సింగ్ 4 పాయింట్లు మాత్రమే సాధించగలిగాడు. ఈ క్రమంలో అతను 4 సార్లు ఔటయ్యాడు.

## సార్వత్రిక ఎన్నికల తేదీలొచ్చాకే ఐపీఎల్ 2024 షెడ్యూల్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024కు సమయం ఆసన్నమవుతోంది. మార్చి 22 నుంచి ఐపీఎల్ 17వ సీజన్ ఆరంభం అవుతుందని తెలుస్తోంది. అయితే ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్న నేపథ్యంలో బీసీసీఐ ఇంకా షెడ్యూల్ విడుదల చేయలేదు. సార్వత్రిక ఎన్నికల డేట్స్ వచ్చాకే.. ఐపీఎల్ 2024 షెడ్యూల్ విడుదల అవుతుందని సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ఇదే విషయాన్ని లీగ్ ఛైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్ వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికల తేదీలొచ్చిన తర్వాతనే ఐపీఎల్ 2024 షెడ్యూల్‌ను ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఈ సీజన్ భారత్‌లోనే జరుగుతుందని పేర్కొన్నారు. లోనే ఐపీఎల్ లీగ్ జరిగేలా కేంద్ర ప్రభుత్వం, ఏజెన్సీలతో కలిసి పనిచేస్తాం. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ కోసం వేచి చూస్తున్నాం. ఎన్నికల తేదీలు వచ్చిన అనంతరం ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతాం. ఎన్నికల సమయంలో ఏ తేదీలో ఏ మ్యాచ్ ఏ రాష్ట్రంలో జరగాలనే దానిపై కసరత్తు చేస్తాం. ఐపీఎల్ 2024 దాదాపుగా మార్చి చివర్లో ఆరంభమయ్యే అవకాశముంది. సార్వత్రిక ఎన్నికలు ఏప్రిల్‌లో ఉంటాయి కాబట్టి ప్రభుత్వం సాయంతో మ్యాచ్‌ల నిర్వహణ కోసం పనిచేస్తాం' అని అరుణ్ ధుమాల్ తెలిపారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066